జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 08 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 61 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:37 PM. దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి

### ఆపరేషన్ సిందూర్‌పై రష్యా స్పందన

మాస్కో,మే7(ప్రజాజ్యోతి): ఉగ్రమూకలపై భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై రష్యా స్పందించింది. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించిన రష్యా భారత్, పాకిస్థాన్ చర్చలతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది.

మిగతా1 2లో..

## భారత్‌తో ఉద్రిక్తతలు తగ్గాలన్నదే మా లక్ష్యం

### రెచ్చగొడితే ధీటుగా బదులిస్తాం: పాక్ రక్షణ మంత్రి

ఇస్లామాబాద్,మే7(ప్రజాజ్యోతి): భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే,

మిగతా 2లో..


# అంతం కాదిది.. ఆరంభం మాత్రమే

## అసలు సినిమా ముందుంది

- ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు
- ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు సమాచారం
- ఆయా దేశాలకు తెలియచేసిన అజిత్ ధోవల్
- లంకాదహనంలాగా సైన్యం దాడులు
- ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్
- పాక్‌పై ఆపరేషన్ సింధూర్
- ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్
- ఆపరేషన్ సిందూర్ సరైన పేరు
- ఉగ్రమూకలపై దాడితో అమరుల ఆత్మశాంతి
- దాడిలో మరణించిన వినయ్ నర్వాల్ సతీమణి

న్యూఢిల్లీ,మే7(ప్రజాజ్యోతి): అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది

మిగతా 2లో..




## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

- ఈనెల 10వరకు విమాన రాకపోకలపై నిషేధం
- విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు
- ఉద్రిక్తతల మధ్య కర్తార్‌పూర్ కారిడార్ మూసివేత




న్యూఢిల్లీ,మే7(ప్రజాజ్యోతి): పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి

మిగతా 2లో..



# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

## పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి

- కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోడీ భేటీ
- ఆపరేషన్ సిందూర్‌పై వివరించిన ప్రధాని
- నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు

న్యూఢిల్లీ,మే7(ప్రజాజ్యోతి): పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది.

మిగతా 2లో..



# ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ ఆజార్‌కు దెబ్బ

## దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి

- మరణించిన ఉగ్రవాదులకు సైన్యం సెల్యూట్
- అంతిమయాత్రలో పాల్గొన్న సైనికాధికారులు

న్యూఢిల్లీ,మే7(ప్రజాజ్యోతి): ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మసూద్ అజార్ సోదరి-ఆమె భర్త, మసూద్ మేనల్లుడు-అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు

మిగతా 12లో..

## ఓ వైపు ఆపరేషన్ సింధూర్..

- మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్
- హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్
- సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం




న్యూఢిల్లీ,మే7(ప్రజాజ్యోతి): పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తామూ దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్‌ఎస్‌ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునినిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో

మిగతా 12లో..

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసతయ ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సీఎం రేవంత్



హైదరాబాద్,మే7(ప్రజాజ్యోతి): 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్,

మిగతా 12లో..

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే
- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి
- ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

హైదరాబాద్,మే7(ప్రజాజ్యోతి): భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం,

మిగతా 12లో..

## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

- పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- పోలవరం బ్యాక్ వాటర్ ముప్ప తప్పించాలి
- కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్


న్యూఢిల్లీ,మే7(ప్రజాజ్యోతి): కృష్ణా నది నుంచి ఏపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో

మిగతా 12లో..

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

### 26మంది మావోయిస్టుల హతం

రాయపూర్,మే7(ప్రజాజ్యోతి): తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో



26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

# సంపాదకీయం

## భారత్ గర్జన.. సింధూరం మెరిసింది

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వాడికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు. సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ - భారత ప్రతీకారాగ్నిజ్వాలల్లో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు- ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాల్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతామండలిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువారాల పాటు పకడ్బందీగా తెరవెనక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్ కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనీయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరుణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన ముష్కర మూకల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..అన్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్ కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ పాక్ పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్షిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకుల నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్ తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాకను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మంది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను ఆనాడే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్ లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తెల్సుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరొకటి లేదు. భారత్ ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్ ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్ తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాలపై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహించని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావరణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికారంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

# అంతం కాదిది.. ఆరంభం మాత్రమే

మొదటిపేజీ తరువాయి..

తీ ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు- భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు- సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. తాజాగా ఈ విషయంపై కేంద్రం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరులతో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకుంది. పీఓకే, పాకిస్తాన్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలపై 24 దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాదులు పదుల సంఖ్యలో మరణించారు. అయితే, ఈ దాడుల గురించి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రపంచదేశాలకు వివరించారు. భారతదేశానికి ఉద్రిక్తతల్ని పెంచే ఉద్దేశ్యం లేదని, ఒక వేళ పాకిస్తాన్ దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉ



ంటాయని, దృఢంగా ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు- మిత్ర దేశాలకు వెల్లడించారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఎటాక్ చేసిన తర్వాత, అజిత్ దోవల్ యూకే, యూఎస్, సౌదీ అరేబియా, జపాన్, రష్యా, ఫ్రాన్స్‌లతో మాట్లాడారు. తాము ఉగ్రవాద స్థావరాలను మాత్రమే టార్గెట్ చేశామని, సామాన్య ప్రజలు, పాక్ ఆర్మీ ఆస్తులపై దాడులు నిర్వహించలేదని తెలిపారు. భారత్ తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానం గురించి దోవల్ తన సహచరులతో పంచుకున్నారు. భారత్‌కు ఘర్షణను పెంచే ఉద్దేశ్యం లేదని, కానీ పాకిస్తాన్ తీవ్ర తరం చేయాలనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దోవల్ అమెరికా ఎన్ఎస్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, యూకే జోనాథన్ పావెల్, సౌదీ అరేబియా ఎన్ఎస్ఏ ముసైద్ అల్ ఐబాన్, యూఏఈ అధికారి షేక్ తహ్నూన్, జపాన్ అధికారి మసటాకా ఒకానోలతో మాట్లాడారు. చైనా సీపీసీ సెంట్రల్ కమిటీ- పోలిట్ బ్యూరో సభ్యుడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి, ఫ్రెంచ్ అధ్యక్షుడి దౌత్య సలహాదారు ఇమ్మాన్యుయేల్ బోనేతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు.

హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు-బెట్టినట్లు- పేర్కొన్నారు. శత్రువుకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు. ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది.

పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు- మురిద్కేలోని లష్కరే-ఎ-తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు- సమాచారం. పాక్ ఉగ్రమూకపై భారత ప్రభుత్వం చేపట్టిన మిలిటరీ యాక్షన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సరైన పేరని.. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ అభిప్రాయపడ్డారు. ఆమె ఓ ఆంగ్ల మీడియా సంస్థతో మాట్లాడుతూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొందని.. భవిష్యత్తులోనూ కొనసాగించి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని కోరారు. ఉగ్రవాదాన్ని అంతం చేసి దేశానికి శాంతి తీసుకురావాలన్న లక్ష్యంతోనే నా భర్త రక్షణ దళాల్లో చేరారు. ఇప్పుడు ఆయన లేకపోయినా.. ఆ స్ఫూర్తి మాత్రం ఉంది. అమాయకుల ప్రాణాలు తీసి.. వారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసిన వారికి పడినశిక్ష చూసి ఆయన ఆత్మ శాంతించి ఉంటుంది. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలి. నాలాంటి పరిస్థితి మరే కుటుంబానికి రాకూడదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరు సరిగ్గా సరిపోయింది. నాకు ఇటీ-వలే పెళ్లయ్యింది. నా జీవితాన్నివారు లాగేసుకొన్నారు. ఒక్క క్షణంలో నా జీవితం తల్లకిందులైంది. నాతోపాటు- చాలా మంది జీవితాలు దెబ్బతిన్నాయి. పురుషులు కూడా తండ్రిని, సోదరుడిని కోల్పోయారని మరోమారు దుఃఖించారు. నేను ఎంత బాధను అనుభవిస్తున్నానో చెప్పలేను. కానీ, ఈ చర్యతో కొంత ఊరట వచ్చింది. ఉగ్రవాదం అంతానికి ఇదే ఆరంభం. పహల్గాం ఉగ్రదాడిలో మృతులకు అమరవీరుల హోదా ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ పై హిమాన్షీ తండ్రి సునీల్ స్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులు బాధితులను వెళ్లి మోదీకి చెప్పమన్నారు. ఇప్పుడు మోదీజీ చెప్పారు. ప్రభుత్వం ఉగ్రవాదులకు తగిన జవాబు ఇస్తుందని నేను నా కుమార్తెకు చెప్పాను. పాక్‌పై దాడులను తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

మొదటిపేజీ తరువాయి..

రాకపోకలను నిషేధించారు. అలాగే విమానసర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌జిల్లాలో దేరాబాబా నానక్ వద్ద ఉన్న కర్తార్‌పూర్ కారిడార్‌ను బుధవారం మూసివేసినట్లు- సీనియర్ అధికారి తెలిపారు. పంజాబ్‌లో గురుదాస్‌పూర్ జిల్లాలోని దేరాబాబా నానక్ మందిరాన్ని, పాకిస్తాన్‌లోని దర్బార్ సాహిబ్ గురుద్వారాలను కర్తార్‌పూర్ కారిడార్ కలుపుతుంది. ఈ కారిడార్‌ను నిలిపివేశామని, దర్బార్ సాహిబ్



గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, గురుద్వారాను సందర్శించేందుకు యాత్రికులను అనుమతించరని అన్నారు. పాకిస్తాన్‌లోని గురుద్వారాలో ప్రార్థనలు చేసేందుకు బుధవారం ఉదయం పలవురు యాత్రికులు కర్తార్‌పూర్ కారిడార్ చేరుకున్నారు. యాత్రికులందరినీ తిరిగి రావాల్సిందిగా ఆదేశించినట్లు- వెల్లడించారు. గురునానక్ దేవ్ 550వ జయంతి సందర్భంగా 2019, నవంబర్ 9న కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రారంభించారు. గురునానక్ అంతిమ విశ్రాంతి స్థలమైన గురుద్వారాకు అన్ని మతాలకు చెందిన భారతీయ యాత్రికులు ఏడాది పొడవునా వీసా లేకుండా ప్రయాణించేందుకు అనుమతి ఉంది. భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. రోజుకు 5,000 మంది యాత్రికులు గురుద్వారాను సందర్శించవచ్చు.

## భారత్‌తో ఉద్రిక్తతలు తగ్గాలన్నదే మా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసిగొల్పదని, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు. భారత్‌పై ఎటువంటి చర్యలు తీసుకోబమని గత రెండు వారాల నుంచి స్పష్టం చేస్తున్నామని , ఒకవేళ తమపై దాడి జరిగితే మాత్రం, ప్రతిస్పందిస్తామని ఆయన అన్నారు. ఒకవేళ ఇండియా వెనుకడుగు వేయాలని భావిస్తే, ప్రస్తుత పరిస్థితిని శాంతింప చేసేందుకు పూర్తిగా ప్రయత్నిస్తామన్నారు. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు నిర్వహించే అంశం గురించి ఆయన స్పందించలేదు.

## పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి

మొదటిపేజీ తరువాయి..

సిమ్లా ఒప్పందం, లాహూర్ డిక్లరేషన్ ఆధారంగా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకోవాలని కోరింది. 21వ శతాబ్దంలో రక్తం చిందించడం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడింది. పాకిస్తాన్‌లోని బహవల్‌పూర్‌లోని సుభాన్ అల్లా మసీదుపై భారతదేశం జరిపిన దాడిలో తన కుటుంబంలోని 10 మంది సభ్యులు నలుగురు సన్నిహితులు మరణించారని పాకిస్తాన్‌లో నివసిస్తున్న మౌలానా మసూద్ అజార్ ప్రకటించాడు. అతను నాయకత్వం వహిస్తున్న ఉగ్రవాద సంస్థ - జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, మృతుల్లో అతని అక్క, ఆమె భర్త, అతని మేనల్లుడు, అతని భార్య, ఒక మేనకోడలు ఇంకా అతని కుటుంబంలోని ఐదుగురు పిల్లలు ఉన్నారని పేర్కొంది. ఈ దాడిలో అజార్ సన్నిహితులు ముగ్గురు, వారిలో ఒకరి తల్లి మరణించారని కూడా ఆ బృందం తెలిపింది. ఇలా ఉండగా, ఫిబ్రవరి 2019లో జెఎం భారత్ లో ఆత్మాహుతి బాంబు దాడి చేసింది. ఇది భారత పాలిత కాశ్మీర్‌లో 40 మంది సైనికులను పొట్టనపెట్టుకుంది. ఇక తాజాగా పహల్గాం దాడి తర్వాత భారత్ యుద్ధం చేసి ఉగ్రమూకను అంతం చేయాలని కంకణం కట్టు-కుని ముందుకు సాగుతోంది.

## ఉగ్రస్థావరాలను గుర్తించడంలో కీలక భూమిక

### తెరవెనక పనిచేసిన ఎన్‌టిఆర్‌వో సంస్థ అది ఇచ్చిన ఖచ్చిత సమాచారంతోనే దాడులు

న్యూఢిల్లీ,మే7(ప్రజాజ్యోతి): పహల్గామ్‌కు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకున్న వేళ లక్ష్యాన్ని ఖచ్చితంగా గుర్తించడంలో కీలక పాత్ర ఎవరన్నది చర్చ సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక ఉన్న ఏజెన్సీ ఏంటి? అనే విషయాలపై చర్చ




సాగుతోంది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. దాడిలో సుమారు 30 మంది ఉగ్రవాదులను మట్టు బెట్టింది. బుధవారం తెల్లవారుజామున భారత సాయుధ దళాలు బహవల్‌పూర్‌లోని జైష్-ఎ- మొహమ్మద్ బలమైన స్థావరం, మురిద్కేలోని లష్కరే-ఎ-తోయిబా స్థావరంతో సహా తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు నిర్వహించాయి. అయితే, పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు దాక్కున్న ప్రదేశాలను భారతదేశం ఎలా ట్రాక్ చేసిందన్న ప్రశ్న ఉదయిస్తోంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లో దాక్కున్న ఉగ్రవాదులను జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ ఎన్‌టిఆర్‌ఓ గుర్తించింది. వారి స్థానాల గురించి నిఘా సమాచారాన్ని అందించింది. భారత దాడుల్లో అనేక మంది అగ్ర ఉగ్రవాద కమాండర్లు మరణించి ఉండవచ్చని భారత సైన్యం అంచనా వేస్తోంది.ఎన్‌టిఆర్‌వో అనేది 2004లో స్థాపించబడిన భారతదేశ సాంకేతిక నిఘా సంస్థ. ఇది జాతీయ భద్రతా సలహాదారు, ప్రధాన మంత్రి కార్యాలయం కింద పనిచేస్తుంది. అధునాతన సాంకేతిక నిఘాను సేకరించడం, భారతదేశ జాతీయ భద్రతను కాపాడటంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా ఉగ్రవాదం, సైబర్ బెదిరింపులు, సరిహద్దు ముప్పులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కిక్ష అత్యాధునిక సాంకేతికత పరికరాలను ఉపయోగించడం వలన ఉగ్రవాదులను ట్రాక్ చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

మొదటిపేజీ తరువాయి..

ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది. పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది.



'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు- సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు.

మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల-కై-నా తమ మద్దతు ఉంటు-ందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీ-లో చర్చించనున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీ-కి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు- వార్తలొస్తున్నాయి. బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది.

## చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు.. వ్యోమికా సింగ్, సోఫియా ఖురేషి

న్యూఢిల్లీ,మే7(ప్రజాజ్యోతి): జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ మెరుపు దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహంచగా.. దాదాపు 100 మంది వరకు ఉగ్రవాదులు హతమైనట్లు- తెలుస్తోంది. భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం ఉదయం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరాలు వెల్లడించారు. మిస్రీతో పాటు ఇద్దరు మహిళా అధికారులు కూడా ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భారత చరిత్రలోనే తొలిసారిగా ఇద్దరు మహిళా అధికారులు సైనిక్ ఆపరేషన్‌పై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు వీరిద్దరి గురించే యావత్ భారత్ చర్చించుకుంటోంది. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ క్లిష్టమైన ఆపరేషన్ గురించి చెప్పుకొచ్చారు. ఈ ఇద్దరు మహిళా అధికారులు ఎవరన్నది ఆసక్తి కలిగిస్తోంది. పైలెట్ కావాలన్నది వ్యోమికా సింగ్ కల. అందుకోసం ఎంతో కష్టపడ్డారు కూడా. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వ్యోమికా.. తన కలను తీర్చుకునే దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే 2004లో ఐఏఎఫ్‌లో చేరారు. 2017లో వింగ్ కమాండ్ హోదా పొందారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు.



అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో కూడా చేతక్, చీతా హెలికాప్టర్లను వ్యోమికా సింగ్ నడిపి రికార్డు సృష్టించారు. వైమానిక రంగంలో ఎంతో పేరు పొందారు. హై-రిస్క్ ఫ్లయింగ్ ఆపరేషన్లలో వ్యోమికా సింగ్ సేవలందించారు. సోఫియా ఖురేషీ స్వస్థలం గుజరాత్. 1990లో సోఫియా సైన్యంలో చేశారు. కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి.. 2016లో పుణెలో జరిగిన ఎక్సర్‌సైజ్ 18 పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఇందులో 18 దేశాలు పాల్గొనగా.. కేవలం భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించారు. ఆమెకు పీస్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉంది. 2006 కాంగోలో పీస్ మిషన్‌కు ఆమె అందించిన సహకారం ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. మూడు దశాబ్దాలకు పైగా భారత సైన్యానికి సేవలందించారు. ఆమె రాజీలేని వైఖరి, నిర్భయ ప్రయత్నాలతో ఎన్నో ప్రశంసలను అందుకున్నారు. అలాగే దేశ యువతను భారత సైన్యంలో చేరాలని కూడా సోఫియా ఖురేషి పిలుపునిచ్చారు.

# జనహిత అన్నపూర్ణ 336వ సారి అన్నదాన కార్యక్రమం



**బెల్లంపల్లి, మే 07(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం బుధవారం రోజున 336వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ 2021న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని నేటికీ 336 వ సారి దాత శ్రీమతి యైద్యుల తిరుమల రెడ్డి 28 వ పుట్టినరోజు సందర్భంగా శ్రీమతి శ్రీ యైద్యుల తిరుమల రెడ్డి-కోమల్ రెడ్డి దంపతులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం



విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. జనహిత సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాతకాల కుమార్, నిచ్చకోల గురుస్వామి, వాలింటర్ రాచకొండ గోవర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, మే 07(ప్రజా జ్యోతి) :** వాసవి కన్యక పరమేశ్వరి జయంతి సందర్భంగా బుధవారం తాండూరు మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉదయం నుండి తాండూర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకం అర్చన కుంకుమ పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారిచే అందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఎలాంటి ఆటంకులు లేకుండా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా వి 107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ సంతోష్ కుమార్ ఆలయ కమిటీ అధ్యక్షులు బోనగిరి చంద్రశేఖర్ వాసవి క్లబ్ అధ్యక్షులు మైలారపు మధుసూదన్ పూర్వ అధ్యక్షురాలు మైలారపు అక్షయ సభ్యులు లచ్చయ్య సంతోష్ సత్యనారాయణ రమేష్ హేమలత సువర్ణ విజయ సునీత ఇందిరమ్మ విజయలక్ష్మి ఆలయ ప్రధాన అర్చకులు వినాయక రావు మాధవి తదితరులు పాల్గొన్నారు.





## న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 7, (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలాల వారిగా నిరక్షరాస్యుల వివరాలను సేకరించి, వారందరికీ కనీస విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం బాసర మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సహాయంతో నిరక్షరాస్యులను గుర్తించి వారికి విద్య నేర్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, అలాగే మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈవో, ఇతర అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. విద్యా సేవకులుగా స్వచ్ఛందంగా పనిచేసేందుకు చదువుకున్న యువత, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ముందుకు రావాలంటూ అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. బడి మానేసిన వారిని గుర్తించి ఓపెన్ పాఠశాలల్లో చేర్చాలని, చదువురాని వారికి పెద్దల విద్య ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈవో పి. రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, డిఆర్డిఓ విజయలక్ష్మి, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి తిరుపతి రావు, మెప్మా పిడి సుభాష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, లింబాద్రి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చేతుల మీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డు అందుకున్న సీఐ ఎస్ఐ లను అభినందించిన ఎస్పీ జానకి షర్మిల





**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 7(ప్రజాజ్యోతి) :** ఇటీవల ముఖ్య మంత్రి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాదులో తెలం గాణ రియల్ హీరోస్ అవార్డు అం దుకున్న నిర్మల్ జిల్లా బైంసా సిఐ గోపినాథ్ ని సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అభినందించారు గత వర్షాకాలంలో డయల్ 100 ఫోన్ కాల్‌కి స్పందించి నిండు ప్రాణాలను కాపాడిన నిజమైన హీరోలు నిర్మల్ పోలీసులని ఎస్పీ కొనియాడారు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూప్రజలకు సేవలు అందించాలని సిఐ గోపీనాథ్ ఎస్సై శ్రీకాంత్ లకు ఎస్పీ జానకి షర్మిల సూచించారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన అమ్మాయికి సన్మానం

**నార్నూర్, మే 07(ప్రజా జ్యోతి) :** పదవ తరగతి ఫలితాలలో 563/600 మార్కులు సాధించిన అమ్మా యిని శాలువాతో సన్మానం చేసిన దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దారావత్ ప్రవీణ్ నాయక్ హృదయపూర్వక అభినంద నలు. తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి.. జీవితంలో గొప్పగా రాణించాలని కోరారు.



## శోక తప్త హృదయంతో స్వదేశం చేరిన రెడ్డి నాయక్



**ఖానాపూర్ మే 7 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని పెంబి గిరిజన మండలం లో తెర్ర తాండకు చెందిన మంజుల అశ్వినీలు పరీక్ష రాస్తూ తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన ఇటీవల జరిగింది అయితే ఈ పిల్లల తండ్రి రెడ్డి నాయక్ పొట్టకూటి కోసం మలేషియా దేశం వెళ్లి అక్కడ మోసం జరిగి పని లేకుండా అడ్రస్ లేకుండా పో యాడు పిల్లల మరణంతో సమాచారాన్ని సేకరించడానికి ఖానాపూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్ ల చలువతో మలేషియా దేశానికి మాట్లాడి ఆయనకు పాస్పోర్టు ఇప్పించి స్వదేశం వచ్చే విధంగా ప్రయత్నాలు చేశారు మంగళవారం శోకతప్త హృదయంతో రెడ్డి నాయక్ స్వదేశం చేరుకున్నారు.

## ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా బిజెపి శ్రేణుల సంబరాలు

– జిల్లా అధ్యక్షులు రాథోడ్ రితిష్

**ఖానాపూర్ మే 7 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణ కేంద్రంలో ఆపరేషన్ సిందూర్‌కు మద్దత్తుగా బిజెపి శ్రేణులు బుధవారం సంబరాలు జరుపుకున్నారు పటాకులు బాణసంచా పేల్చి, స్వీట్లు పంచుకొన్న విజయోత్సవ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమే ముందు ముందు పాకిస్తాన్ ఉగ్రవాదులకు భారత ప్రభుత్వం సరైన గుణపాఠం చెపుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ సీనియర్ నాయకులు బెజ్జారపు రాజేశ్వర్, రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కొండవేని రమేష్,మదను మురళీ, జెట్టి సురేందర్ గోడా పురం సందీప్ దుర్గి అజయ్, కత్తుల శ్రీకాంత్, అన్నపేన్న రాజశేఖర్, బొండిగల్ల సుమంత్, పుప్పాల పవన్, అడిదెలా మహేష్, శివ, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసి గ్రామాల్లో ఆర్విజి స్వచ్ఛంద సంస్థ

- శుద్ధ నీటి ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ మే 7 (ప్రజా జ్యోతి) :** ఆదివాసి గ్రామాల్లో పరిశుద్ధ నీటి ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సమాజ హితం కోసం నిరంతరం ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిఅప్పుడే సమాజంలో మార్పులు సంభవిస్తాయని అన్నారు బుధవారం ఉట్నూర్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో అర్విజీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ గ్రామంలో శుద్ధనిటి ఆర్ఓ ప్లాంట్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మన పూర్వీకులు పండించిన చిరు ధాన్యాలను,పంటలను పండించాలన్నారు. సేంద్రీయ ఎరువులనే వాడాలన్నారు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూనే భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు. రసాయనాల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులతోనే వ్యవసాయం సారించాలన్నారు. సమాజ హితం కోసం పాటుపడాలని అన్నారు. యువతి,యువకులు ఉన్నత చదువులు చదువుకుని గొప్ప స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చదువునే ఆయుధంగా చేసుకొని,ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు,ఇంద్రవెల్లి



వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్,గ్రామ పటేల్, ఆర్వీజీ స్వచ్ఛంద సంస్థ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారం కోసమే

- భైంసా పట్టణంలో ప్రజాఫిర్యాదులస్వీకరణ ఎస్పీ జానకి షర్మిల





**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 7(ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్మల్ జిల్లాలో ప్రతి బుధవారం బైంసా ఎఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు. బైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. షి టీమ్ సిబ్బంది తో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ కి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయోఎన్ని పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఇన్స్పెక్టర్లు గోపినాథ్, మల్లేష్, ఎస్ఐ లు శంకర్, గణేష్, షి టీమ్ ఇంచార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్, షి టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ తదితరులుపాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు-కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే7, (ప్రజాజ్యోతి) :** ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ రికార్డులలో పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ భూములు, నిషేధిత జాబితాలో భూములు, సాదాబైనామాలు, హద్దుల తగాదాలు తదితర సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు ఉపయోగపడుతున్నాయని వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలు తెలుసుకుంటున్నామని, ధరణి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి దరఖాస్తుకూ రశీదు ఇవ్వాలని, సత్వర విచారణ అనంతరం తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్‌ల నిర్వహణపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం సమీపంలోని జొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే7 (ప్రజాజ్యోతి) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా లోని కుంటాల మండలం అందకూర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో టెంట్, త్రాగునీరు తదితర వసతులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్... కొనుగోలు ప్రక్రియలో అలసత్వం కారణంగా రెండు లక్షల రూపాయల జరిమానా విధించారు. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి తరలించాలన్నారు. తేమ శాతం నిబంధనల మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. తగినన్ని గన్ని సంచులు, టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెలుపాలని కలెక్టర్ రైతులను కోరారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరచాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము-కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 7, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని, పలు మండలాల్లో ఆక్రమణకు గురైన కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను గుర్తిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు మండలాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేసిన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత ఆరు నెలలుగా జిల్లాలోని వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న ఆక్రమణల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఈ భూములు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలంలో 35.03 ఎకరాలు (రూ.5.77 కోట్లు), భైంసా మండలంలో 18.31 ఎకరాలు (రూ.2.07 కోట్లు), నర్సాపూర్(జి) మండలంలో 16 ఎకరాలు (రూ.2.04 కోట్లు), లోకేశ్వరం మండలంలో 12.25 ఎకరాలు (రూ.1.34 కోట్లు) మొత్తం 82 ఎకరాలలు అన్యాక్రాంతం అయిన కోట్లాది విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణదారులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వ భూముల ఆక్రమణల గుర్తింపు ప్రక్రియ పలు మండలాలోని 260 ఎకరాలలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రెవెన్యూ, అటవీ భూములు, చెరువు శిఖం భూములు, సాగునీటి ప్రాజెక్టుల కాలువలు తదితర భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

జిల్లాలో ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగిస్తామని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరిగేవిధంగా చూడాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, మే 07 (ప్రజా జ్యోతి):** వరి ధాన్యం సరసమైన సగటు నాణ్యత (ఎఫ్. ఎ. క్యూ) నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు జరిగేవిధంగా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కొనుగోలు కేంద్రాలు సందర్శించినప్పుడు చాలా చోట్ల వరిలో తాలు, మట్టి, గడ్డి ఎక్కువగా కనిపిస్తుందని అన్నారు. నాణ్యమైన వడ్లు ఇవ్వకుంటే మిల్లర్లు తీసుకోడానికి ఇష్టపడరని అదేవిధంగా వారికి ఇచ్చిన వడ్ల నుండి నాణ్యమైన బియ్యం సేకరించాల్సి ఉంటుందన్నారు. మండల వ్యవసాయ అధికారులు, ఎ.ఈ.ఓ లు ఖచ్చితంగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి వడ్లలో గడ్డి, తాలు, మట్టి లేకుండా సరైన తేమతో కూడిన వడ్లు కొనుగోలు చేసే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించాలన్నారు. వడ్లను తూర్పు పట్టి, ఎండబెట్టి ఇచ్చేవిధంగా రైతులకు సైతం అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్. ఎ.క్యూ ప్రమాణాలతో ఇచ్చిన వడ్లను మిల్లర్లు సకాలంలో దించుకోకున్నా, లేక తరుగు పేరుతో కోతలు విధించిన మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సరసమైన సగటు నాణ్యత నిబంధనల ప్రకారం నాణ్యమైన వడ్లు మిల్లులకు ఇవ్వాల్సిన బాధ్యత రైతులు, వ్యవసాయ అధికారుల పై ఉందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, జిల్లా కోఆపరేటివ్ అధికారి బి.రాణి, వ్యవసాయ మండల, క్లస్టర్ అధికారులు, తదితరులు వి. సి లో పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి జయంతి వేడుకలు



**గద్వాల మే 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు బుధవారం మల్దకల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మల్దకల్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాదామి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఇల్లూరు నాగరాజు ఆధ్వర్యంలో అర్చకులు రవి అమ్మవారికి 108 కలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన, నివేదన, మహా మంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలంలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 07 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని డీఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండ మఖ్తల్ పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బలరాం, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ నరేందర్ పాల్గొన్నారు.

## వృద్దులు, దివ్యాంగులకు ప్రతినెల మొదటి బుధవారం ప్రత్యేక ప్రజావాణి

– జిల్లా కలెక్టర్ విజయేంద్రి బోయి







**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 7 :** వృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్రి బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో మొదటిసారిగా వృద్ధులు, దివ్యాంగుల కోసం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులు,దివ్యాంగుల కోసం ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించి ప్రత్యేక ప్రజావాణి లో తమ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుక రావచ్చని అన్నారు.తమ తమ పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆమె అక్కడి అధికారులను ఆదేశించారు.ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో 38 మంది అర్జీలను ఆమె స్వీకరించి అక్కడే ఉన్న సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి సమాలోచనలు చేశారు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను కలెక్టర్ దృష్టికి తేగా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో జోజప్ప,నగరపాలక సంస్థ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం, ఎల్డీయం భాస్కర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి నర్సింహారెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు నాగభూషణం, బాలయ్య, మనోహర్ రావు,రాజసింహుడు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవత సౌవరమ్మ గుడి నిర్మాణం చేపట్టాలని మహిళలు నిరసన



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 07 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం గుడిగండ్ల గ్రామంలో రహదారి విస్తరణలో కోల్పోయిన ఆలయాలను దర్గాలను నిర్మాణం చేపట్టాలని గ్రామదేవత సౌవరమ్మ గుడి ముందు బొంబాయి మేకల హనుమంతు ఆధ్వర్యంలో మహిళలు గ్రామస్తులు నిరసన చేపట్టారు. సౌవరమ్మ గుడి రహదారికి దిగువన ఉన్నందున వర్షాకాలంలో వర్షపు నీటితో పాటు గ్రామంలో 167 జాతీయ రహదారి విస్తరణ సమయంలో రోడ్ కాంట్రాక్టర్ సౌవరమ్మ గుడి నిర్మాణం చేయకుండా డ్రైనేజ్ నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేయడంతో మురుగునీరు అమ్మవారి గుడి వెళ్తున్న నాలుగు సంవత్సరాలుగా రాజకీయ ప్రముఖులు గ్రామ పెద్దలు పట్టించుకోవడంలేదని మహిళలు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు రోడ్డు విస్తరణలో కోల్పోయిన దేవాలయాలను నిర్మాణం చేపట్టాలని లేనియెడల నేడు ఆలయం ముందు చేపట్టిన నిరసన రోడ్డుపైకి చేరుతుందని గ్రామస్తులు హెచ్చరించారు.

## సివిల్ స్కోర్ ఉంటే నే రాజీవ్ యువవికాసం రుణాలు ఇస్తాం

– ప్రభుత్వం చెప్పడం నిరుద్యోగులని మోసం చేయడమే

– పివైఎల్, జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 07:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగుల ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తుదారులందరికి రుణాలు ఇవ్వాలి. గద్వాల జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో బీరెల్లి దానయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర%శీ%లో నిరుద్యోగుల కు ఉద్యోగ,ఉపాధి అవకాశం ఇవ్వడం చేతకాని ప్రభుత్వం, రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగుల నుండి స్వయం ఉపాధి కోసం దరఖాస్తులు కొరిందని, రాష్ట్ర వ్యాప్తంగా 16.50 లక్షల మంది ప్రభుత్వం కి దరఖాస్తు లు చేసుకున్నారని,అందరికి రుణాలు మంజూరు చేయడం చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, సిబిల్ స్కోర్ పేరుతో, బ్యాంకు షూరిటీ పేరుతో, బ్యాంకు డిపాజిట్ పేరు తో,అడ్డమైన నిబంధనల పేరుతో యువ వికాసం రుణాలు ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం చేస్తూ నిరుద్యోగ యువత తో ప్రభుత్వం ఆడుకుంటుందని,ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం ని ప్రభుత్వంమే నిరుగార్చిందని, ఇది అసమర్ధత ప్రభుత్వం అని బీరెల్లి దానయ్య ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్ర%శీ%లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క నిరుద్యోగుల కి రాజీవ్ యువ వికాసం లో రుణాలు మంజూరు చేయాలనీ,లేకపోతే ప్రగతిశిల యువజనసంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని, నియోజకవర్గ మ్మెల్యే ల కార్యాలయం ముందు ధర్నా చేస్తామని,మంత్రులను అడ్డుకుంటామని, రాష్ట్రలో కాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను వెంటనే డిఎస్సి ద్వారా బర్తి చేయాలనీ,అలాగే రాష్టంలో అన్ని శాఖలలో ఖాళీగా ఉద్యోగాలను వెంటనే నిరుద్యోగుతో బర్తి చేయాలనీ,లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల తో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, ప్రభుత్వంను డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జమ్మి చెడు కార్తీక్,కోళ్ల అంజి, రామకృష్ణ,రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో యం ఆద్య, హర్షిత్ గౌతమ్‌ల ప్రతిభ

– మొదటి బహుమతులు అందజేత






**నర్వ మే -07 ప్రజా జ్యోతి :-** వరల్డ్ కిడ్స్ అథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆటల పోటీలలో నర్వ మండలం రాయికోడు గ్రామానికి చెందిన యం.ఆద్య మరియు యం.హర్షిత్ గౌతమ్ లు విజయం సాధించారు.4 నుండి 7 ఏడు సంవత్సరాల విభాగంలో నిర్వహించిన లెమన్ అండ్ స్పూన్ రేస్ గేమ్ లో యం. ఆధ్య గెలుపొంది మొదటి బహుమతి సాధించగా,అదే విభాగంలో హర్డిల్ రేస్ గేమ్ లో యం.హర్షిత్ గౌతమ్ గెలుపొంది మొదటి బహుమతి సాధించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఆటల పట్ల ఆసక్తిని పెంచి భవిష్యత్తులో వారి అథ్లెటిక్ నైపుణ్యాలను పెంపొందించుకొని క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సాహం అందించడం కోసం వరల్డ్ కిడ్స్ అథ్లెటిక్స్ డే ను నిర్వహిస్తారని తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఆట పోటీల్లో పాల్గొని గెలుపొందిన చిన్నారులను అభినందించి వారికి మెడల్స్ అందజేయడం జరిగింది.

## సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

– ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల మే 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్య, పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల్ లో హైదరాబాద్ లెర్న్ ఓరామ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వం సమ్మర్ క్యాంప్‌ని బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాఠశాలలో పుస్తకాలకే పరిమితమైన విద్యార్థులను ఎంతో సంతోషకరంగా ఎన్నో రకాల అంశాలతో వారి నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ క్యాంపు ఉపయోగపడుతుందని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ మాట్లాడుతూ, గద్వాల్ జిల్లా విద్యార్థులకు మొట్ట మొదటిసారిగా రోబోటిక్స్, ఏఐ టెక్నాలజీ వంటి ప్రతిష్ఠాత్మకమైన ప్రోగ్రామ్స్‌ని అందించి వారిని కంప్యూటర్ రంగంలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు బాబు నాయుడు, బీచుపల్లి, ప్రదీప్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్స్ రత్నం, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈవియం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, మే 07 (ప్రజా జ్యోతి):** ఈ.వి.యం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం ఆర్డీవో కార్యాలయ సముదాయంలో ఉన్న ఈ.వి.యం గోదాము భద్రతను పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసుకు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరును పరిశీలించారు. గోదాముకు నిరంతరం పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ నాయక్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే కఠిన చర్యలు

నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్







**కల్వకుర్తి, మే 7 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన వారికె ఇండ్లు మంజూరు చేయాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం రఘుపతి పేటలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, లింగసానిపల్లి లో మంచినీటి సరఫరా పై మిషన్ భగీరథ సంపు హౌస్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో మాట్లాడారు.నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామని ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తుందని న్నారు. సిమెంటు ధర మార్కెట్ కనుగుణంగా అందించాలని, ఎవరైనా అధిక ధరలకు అమ్మిన, ఇంటిని నిర్మించే మేస్త్రీలు అధికంగా డబ్బులు అడిగిన కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు మిషన్ భగీరథ అధికారులు మండల పరిషత్ జిల్లా పరిషత్ పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేసి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా కోసం సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నందున మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.మిషన్ భగీరథలో అందుబాటులో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు పని చేస్తూ డిమాండ్ మేరకు అవసరమైన నీరు గ్రామీణ ప్రాంతాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని నీటి సరఫరా లో 3 రయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని నీటి సరఫరా లో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అన్నారు. అనంతరం రఘుపతి పేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని, రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. తేమ శాతం రాగానే కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలుతీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకట్ రాములు, హౌసింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపి మావోయిస్టులతో బేశరత్తుగా శాంతి చర్చలు జరపాలి



## వామపక్ష పార్టీల డిమాండ్

**కొత్తగూడ మే 7 ప్రజాజ్యోతి :** ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసి ప్రజల హననాన్ని వారిపై జరుగుతున్న అత్యాకాండను వెంటనే నిలిపివేయాలని కర్రెగుట్ట చుట్టూ మోహరించిన కేంద్ర బలగాలు వెంటనే వెనక్కి పోవాలని కోరుతూ వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా ఈరోజు కొత్తగూడ మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అధ్యక్షతన తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్, సిపిఐ ఎంఎల్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగారును వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ మండల కార్యదర్శి బూర్క బుచ్చి రాములు, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ బిజెపి కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, కర్రెగుట్ట చుట్టూ మోహరించిన కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేస్తున్నాం. మధ్యభారతంలో ఆది వాసి ప్రజల హననాన్ని వారిపై జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లని వెంటనే ఆపాలని వారు అన్నారు. మధ్య భారత ప్రాంతంలో ఉన్న విలువైన ఖనిజ నిక్షేపాలను సహజ వనరులను బహుళ జాతి సామ్రాజ్యవాద కంపెనీలకు కట్టబెట్టడం కోసం ఈరోజు అమాయక ఆదివాసి ప్రజలపై కేంద్ర బలగాలతో తీవ్రమైన నిర్బంధకాండం కొనసాగిస్తూ వారు జీవించే హక్కును కాలరాసే విధంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వారు కోరారు. ఇప్పటికైనా బిజెపి కేంద్ర ప్రభుత్వం భేషరతుగా మావోయిస్టులతో శాంతి చర్చలను జరపాలని, ఆపరేషన్ కగారును ఆపాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఇడంపాక శ్రీశైలం, గజ్జి సోమన్న, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, తాళ్ల పెల్లి ప్రభాకర్, ఈసం రామస్వామి, ఈక రవి, తుడుందెబ్బ, సంక్షేమ పరిషత్ నుండి మండల అధ్యక్షులు పూనెం సందీప్, కార్యదర్శి మల్లెల సారయ్య, టిఆర్ఎస్ పార్టీ నుండి మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ, భూపతి తిరుపతి, హస్తం ఎల్లయ్య, పిడబోయిన వీరస్వామి లు పాల్గొన్నారు.

# మండలంలో మంత్రి పొంగులేటి సుడిగాలి పర్యటన



- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అమలు.
- పేదవారి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం



**వెంకటాపురం,మే 07 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని,పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వెంకటాపురం మండలంలో పర్యటించిన ఆయన మండలం కేంద్రంలో 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్(పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రాలతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం పాత్రపురం గ్రామంలోని రైతు వైదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు.ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని,ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు.ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వెంకటాపూరం మండలంలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు.గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు.గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అరులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని,అరులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థినీ,విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను తుడవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని,రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.

తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు,వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అరులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు.వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామం లో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు.ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు.ఈ కార్యక్రమములలో ఏ.ఎస్.పి శివం ఉపాధ్యాయ,డి.ఎఫ్.ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్,జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో బాలల హక్కుల ఉద్యమం కోసం, పిల్లలను రక్షించడానికి గౌరవాన్ని నిలబెట్టడానికి ఉద్యమిస్తాం

- పిల్లల రక్షణ కోసం జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ - వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ చే గౌరవించబడిన మొదటి భారతీయ న్యాయవాది భువన్ రిభూ
- షేర్ ఎన్జిఒ తో పాటు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్ వర్క్ వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలో పిల్లల హక్కుల పనికి నాయకత్వం వహిస్తుంది
- భువన్ రిభు - వరంగల్ కొ ఆర్డినేటర్ తోట శిరీష




**వరంగల్ బ్యూరో, మే 07 (ప్రజాజ్యోతి) :** భారతదేశంలో బాలల హక్కుల ఉద్యమం కోసం, పిల్లలను రక్షించడానికి గౌరవాన్ని నిలబెట్టడానికి ఉద్యమిస్తామని షేర్ ఎన్జిఓ వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ తోట శిరీష పేర్కొన్నారు. వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలో పిల్లల రక్షణ ప్రయత్నాలతో తమ సంస్థ దగ్గరి సంబంధం కలిగి ఉందన్నారు. ఇక్కడ పిల్లల కోసం జస్ట్ రైట్స్ బాల్య వివాహాలు, అక్రమ రవాణాను నిరోధించడానికి స్థానిక కార్యక్రమాలకు మద్దతు నిస్తాయి, నాయకత్వం వహిస్తాయి. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జెఆర్సి) అనేది భారతదేశంలోని 416 జిల్లాల్లో ఏన్ జి ఓ భాగస్వాములతో పిల్లల రక్షణ కోసం ప్రపంచంలోనే అతిపెద్ద చట్టపరమైన జోక్య నెట్వర్క్, జె ఆర్ సి యొక్క స్థానిక భాగస్వామి అయిన షేర్ ఏన్ జి ఓ 2030 నాటికీ జిల్లాను పిల్లలకు సురక్షితమైనదిగా బాల్యవివాహాలు లేకుండా చేయడానికి భువన్ రిభూ యొక్క చట్టపరమైన వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో పని చేస్తుంది. అతని చట్టపరమైన జోక్యాలు ఈ జిల్లాలతో సహా (తెలంగాణ రాష్ట్ర%ళి%) బలహీన పిల్లలకు ప్రయోజనం చేకూర్చే రాష్ట్ర స్థాయిబాలల హక్కుల విధానాలను ప్రభావితం చేశాయి. 2030నాటికి బాల్య వివాహ రహిత వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ సాధించడానికి జిల్లా బాలల రక్షణ కార్యకలాపానికి కార్యా చరణకు పిలుపుగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు కనిపిస్తుంది. ప్రముఖ బాలల హక్కుల న్యాయవాది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు భువన్ రిభు డొమినికన్ రిపబ్లిక్ లో జరిగిన వరల్డ్లా కాంగ్రెస్లో వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ చేత మెడల్ ఆఫ్ హానర్ ను అందుకున్న మొదటి భారతీయ న్యాయవాది. షేర్ ఏన్ జి ఓ జిల్లాలోని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్వర్క్ లో భాగస్వామి అయినందున భువన్ రిభూ తెలంగాణ రాష్ట్రం లోని వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలతో బలమైన సంబంధాలను కలిగి ఉన్నారు. వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ అనేది ప్రపంచంలోనే అత్యంత పురాతన న్యాయనిపుణుల సంఘం మరియు 1963లో స్థాపించబడిన అప్పటి నుండి, వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ సర్ విన్ స్టన్ చర్చిల్, నెల్సన్ మండేలా, రూత్ బాదర్ గిన్సబర్గ్, స్పెయిన్ రాజు ఫెలిపేఓ, రెనే కాసిన్ మరియు కెర్రీ కెన్నెడి వంటి దిగ్గజ వ్యక్తులను గౌరవించింది. డొమినికన్ రిపబ్లిక్ లో జరిగిన ఈ కార్యక్రమంలో 70 కంటే ఎక్కువ దేశాల నుండి 1500 మంది చట్టపరమైన ప్రముఖులు మరియు 300 మంది వక్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్నేషనల్ కన్వీనర్ రవికాంత్ మాట్లాడుతూ.. మా వ్యవస్థాపకుడు మెడల్ ఆఫ్ హానర్ అందుకోవడం మా నెట్ వర్క్ కె కాదు, కానీ భారతదేశంలో మొత్తం బాలల హక్కుల ఉద్యమం కోసం, మన పిల్లలను రక్షించడానికి మరియు వారి గౌరవాన్ని నిలబెట్టడానికి చట్టపరమైన జోక్యం ఒక శక్తివంతమైన సాధనం అని ఇది పునరుద్ఘటిస్తుంది. ఈ కార్యక్రమంలో గౌరనీయులైన డొమినికన్ రిపబ్లిక్ మహిళ మంత్రి మైరా జిమెనెజ్ కూడా పాల్గొన్నారు. సుప్రీంకోర్ట్ తన 2024 మార్గ దర్శకాలలో ఆమోదించింది. 2030నాటికీ జిల్లా బాల్య వివాహాల నుండి విముక్తి పొందుతుంది అని నిశ్చయించు కుని నమ్మకంతో షేర్ ఏన్ జి ఒ కూడా ఈ వ్యూహాన్ని అనుసరిస్తుంది అని షేర్ ఏన్ జి ఒ డైరెక్ట ర్ గోపాల్ రెడ్డి, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాల కో ఆర్డినేటర్ తోట శిరీష పేర్కొన్నారు.

## 5.వ తరగతిలో అడ్మిషన్ కొరకు

# నేడు లక్కీ డీప్ ద్వారా ఎంపిక

**భూపాలపల్లి టౌన్,ప్రజా జ్యోతి, మే 7 :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంనకు గాను, ఐదవ తరగ తికి సంబంధించిన నాన్ మైనారిటీ విద్యార్థుల, ప్రవేశాల కోసం గురువారం రోజున లక్కీ డ్రా నిర్వహించబడు తుంది. ఇట్టి కార్యక్రమం మైనారిటీ పాఠశాల ఆవరణలో నిర్వహించబడుతుంది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జిల్లా అకాడమిక్ అధికారి హాజరవుతారు. ఈ లక్కీ డీప్ లో పాల్గొనే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయం 10 గంటలకు మైనార్టీ పాఠశాలలో జరిగే డ్రా కార్యక్రమాల్లో పాల్గొనవలసిం దిగా, పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రవి పేర్కొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో హసన్ పర్తి ఎస్సై కుమారునికి చోటు

- ధ్రువీకరణ పత్రం అందజేసిన వరంగల్ సిపి



**హసన్ పర్తి, మే 07(ప్రజా జ్యోతి) :** హసన్ పర్తి ఎస్సై దేవేందర్ కుమారుడు మాస్టర్ అక్షిత్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించాడు. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన 'వేర్ ది మైండ్ ఈజ్ వితౌట్ ఫియర్ 'అనే రచనను మూడు నిమిషాల 10 సెకన్లలో ఏడు భాషల్లో అనర్గళంగా చెప్పినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. అందుకుగాను వరంగల్ సిపి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అందజేసిన ధ్రువీకరణ పత్రాన్ని మాస్టర్ అక్షిత్ కు ప్రధానం చేసి చిరంజీవిని ఆశీర్వదించి అభినందించడం జరిగింది.

# రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు





**ఆత్మకూరు, మే 07 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభించారు. బుధవారం రోజున ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 12వ తేదీ సోమవారం రోజున బండ్లు తిరిగే కార్యక్రమంతో ముగియనున్నాయి. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి అధ్యయన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపనున్నారు. బుధవారం సాయంకాలం తొలక్కం అధ్యయనోత్సవ తో బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. గురువారం ప్రబోధకి ప్రబంధ సేవ కాలము, సాయంత్రం పరమపదోత్సవం జరుపనున్నారు. శుక్రవారం పుణ్యవచనము యాగశాల ప్రవేశం అంకురారోపణ ధ్వజారోహణ కార్యక్రమాలు జరపన్నారు. శనివారం రోజున ప్రబోధ కి హోమం బలిహరణం శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహించెదరు. ఆదివారం పూర్ణాహుతి బలిహరణం పుష్పయాగం ద్వాదశ ఆరాధన మరియు సోమవారం సహస్ర తులసీదల అర్చన వ్యాస పూర్ణిమ మొక్కలు తీర్చుట బండ్లు తిరుగుట స్వామివారిని సేవించుకొనుట కార్యక్రమాలు నిర్వహించినట్లు భజన మండలి మరియు దేవస్థాన అర్చకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భజన మండలి సభ్యులు కోరారు.

# ఘనంగా బొడ్రాయి పునః ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం



**దామెర, మే 07 (ప్రజాజ్యోతి) :** ఘనంగా బొడ్రాయి పునః ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభించారు. దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామములో పోషమ్మ తల్లి పోతరాజు స్వామి మరియు బొడ్రాయి పున:ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా ఉదయం గ్రామ తోరణ బంధనం చేయడం జరిగింది. తూర్పు ముఖ తోరణం గుమ్మడికాయ కోటినవారు నెరేళ్ల కొటేశ్వర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, దక్షిణ దిశ లో బొల్లం సాంబయ్య ఉత్తర దిశలో దండు విజేందర్ శ్రీనివాస్, పడమర దిశలో చిలువేరు రాజు, తోట లక్ష్మణ్, గుమ్మడికాయ, కొబ్బరికాయ కొట్టి గ్రామ తొరణ బంధన చేయడం జరిగింది. ఈ వేడుకలో మహిళలు మంగళ హారతులు పాలు పెరుగు కోబరికాయలు గ్రామ దేవతలకు సమర్పించి విజయవంతం చేయడం జరిగింది తరువాత గ్రామ ముదిరాజ్ మత్స్యపారిశ్రామిక సంఘము ముస్త్యాలపల్లి వారు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# భూపాలపల్లి జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కటకం అశోక్



**భూపాలపల్లి రూరల్ మే 7 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కటకం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీలైజర్స్ అసోసియేషన్ పెద్దల సమక్షంలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా మహాదేవపూర్ మండలం బెగుళూరు గ్రామానికి చెందిన కటకం అశోక్ ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా నలిగేటి సతీష్, ప్రధాన కార్యదర్శిగా మామిడి తిరుపతి, కోశాధికారిగా కందునూరి శ్రీనివాస్, కార్యనిర్వహణ కార్యదర్శిగా వల్లాల రాంబాబు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా యాంసాని వెంకటేశ్వర్లు, తొగరి శ్రీనివాసులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను అసోసియేషన్ సభ్యులందరూ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కటకం అశోక్ మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తమ ఎన్నికల సహకరించిన జిల్లాలోని డీలర్లకు ఆయా మండలాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ భద్రతా దృష్ట్యా అక్రమ వలసదారులను గుర్తించి చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేసిన భాజపా శ్రేణులు



**హసన్ పర్తి, మే-07(ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ హసన్ పర్తి మండల శాఖ తరపున, మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి హసన్ పర్తి తహశీల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ దేశం పై మరియు హిందువులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ ప్రస్తుతం దేశ భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు అక్రమంగా ఉంటున్న వలసదారులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. హసన్ పర్తి మండల పరిధిలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్,బంగ్లాదేశ్ దేశాల రోహింగ్యా ముస్లింలు మరియు ఇతర అరబ్ దేశాల నుండి అక్రమంగా చొరబడిన విదేశీయులను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వీరి సమాచారాన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారపల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి,రైల్వే బోర్డు మెంబర్ మేకల హరిశంకర్, మాజీ ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు గుర్రాల చంద్రమౌళి, మండల ఉపాధ్యక్షులు బలగని రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు కోయేడ రాజు, శంకర్,మహిళా మోర్చా నాయకులు ఉమాదేవి, సీనియర్ నాయకులు గంట సత్యం, మట్టెడ సుమన్, రాజేందర్, రమేష్, తిప్పన్న, శ్రీనివాస్, రవి, మండల పదాధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సావ్ లీన్ కుంగ్-ఫు ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంప్





**స్టేషన్ ఘనపూర్, మే 07 (ప్రజాజ్యోతి) :** స్టేషన్ ఘనపూర్ లో ఉన్నటువంటి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కరాటే సమ్మర్ క్యాంపును బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి ఐ వేణు హాజరై మాట్లాడుతూ కరాటే అనేది ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. అదే విధంగా కరాటే అనేది మానసిక శారీరక దృఢత్వానికి ఉపయోగపడుతుందని అన్నారు. కరాటేలతో పాటు ఆటలు నేర్చుకోవటంలో ముందంజ లో ఉండటం వల్ల చదువులో కూడా ముందస్తుగా ఉంటారని అన్నారు. సమాజంలో మహిళలపై జరిగే అటువంటి అరాచకాలకు నుండి వారికి వారే రక్షించుకోవడానికి కరాటే చాలా అవసరమని అన్నారు. దీనికి నిదర్శనమే కడమంచి అక్షర నేడు కరాటే తో పాటు చదువులో కూడా నైపుణ్యత సాధించిది జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుకున్న కడమంచి అక్షర పదవ తరగతి ఫలితాల్లో జనగామ జిల్లా లో పదోవ తరగతి లో 570/600 మార్కులతో రెండో ర్యాంకు సాధించుకోవడం చాలా సంతోషంగా ఉందని స్టేషన్ ఘనపూర్ సిఐ వేణు అన్నారు. కడమంచి అక్షర నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠాలు చదివి జిల్లాలోనే రెండవ ర్యాంకు సాధించినందున కరాటే అసోసియేషన్ తరపున శాలువతో సన్మానించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ సీఐ వేణు, సావ్ లీన్ కుంగ్-ఫు కరాటే మాస్టర్స్ పెసరు సారయ్య, వంగ శ్రీనివాస్,గోనెల ఉపేందర్, పొదల రాజేష్, పొన్న కిషన్, శివ, మహమ్మద్ జావిద్, మహమ్మద్ రజాక్ లు పాల్గొన్నారు.

## రజక ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షుడిగా హుస్సేన్ ఎన్నిక



గరిడేపల్లి,మే 07(ప్రజా జ్యోతి): రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు భిక్షపతి ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా రజక సంక్షేమ సంఘం అనుబంధ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షునిగా గరిడేపల్లి కి చెందిన పగిళ్ళ హుస్సేన్ నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు ఎదుర్కొనే సామాజిక,ఆర్థిక, సాంఘిక అసమానతలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఆయన నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు చేరాల ప్రకాష్ జిల్లా రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యులు చిలకరాజు శీను ధన్యవాదాలు తెలిపారు.

## సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

### ఎంఈఓ ఛత్రు నాయక్

గరిడేపల్లి,మే 07(ప్రజా జ్యోతి): వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్య పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఛత్రు నాయక్ అన్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి,కీతవారిగూడెం పొనుగోడు జడ్పిహెచ్ఎస్



పాఠశాలలో సమ్మర్ క్యాంపులను ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్ ్స,డ్యాన్స్, మ్యూజిక్,యోగ,మెడిటేషన్, కంప్యూటర్,కోడింగ్,పెయింటింగ్స్ మొదలైన అంశాలు ఈ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపు మే 8 నుండి 26 వరకు 15 రోజులపాటు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. సువర్ణ పొనుగోడు ప్రధానోపాధ్యాయురాలు నర్స కుమారి సమ్మర్ క్యాంప్ ఇన్స్ట్రక్టర్స్ కే ధనమ్మ, అంబేద్కర్,ఏ.బాబు,సిఆర్పిలు రాతికింది రామకృష్ణ,ఏ.అశోక్ కుమార్,జి.వెంకటేశ్వర్లు,వై ఉమా తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

### 49వసారి రక్తదానం చేసిన ఓరుగంటి కిట్టు

కోదాడ టౌన్, మే 7 (ప్రజా జ్యోతి): స్వర్ణ భారతి ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి కిట్టు 49 వ సారీ రక్తదానాన్ని



చేసి ప్రాణదాతగా నిలిచారు. బుధవారం కోదాడ పట్టణంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న గీత అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం కావడంతో వారు స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులను సంప్రదించారు. వెంటనే విషయం తెలుసుకున్న ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్ ఓరుగంటి కిట్టు ను సంప్రదించి 49 వ సారి తన రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నవారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారము అవుతామని తప్పనిసరిగా యువతీ, యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, వెంపటి వెంకటరమణ, నజీర్, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవస్థలు పడుతున్న రైతన్నలు

నాంపల్లి,మే,07(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మాజీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.రైతులు కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు త్వరితగతిన కాంట కాకపోవడం వల్ల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున ధాన్యం తరుగు వస్తాయని, మరోపక్క అకస్మాత్తుగా కురిసి వడగండ్ల వానకు దాన్యం



తడిసి మొలకెత్తి అవకాశం ఉందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ ఉన్నప్పటికీ లారీల కొరత రైతులు కష్టాలు తీరడం లేదని వెల్లడించారు. ధాన్యం బస్తాలు లారీలు కొరత రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి నాణ్యమైన ధాన్యం బస్తాలలో నింపి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రవాణా కోసం లారీల కోసం బస్తాలలో కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయాయని ఆందోళన చెందుతున్నారు. దాన్యం బస్తాలను లారీల్లో లోడ్ చేసే వరకు రైతులే బాధ్యులు కావడంతో కొనుగోలు కేంద్రాలలో వర్షం వస్తే తడవకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అరకొరగా వస్తున్న లారీలు సకాలంలో రాకపోవడంతో ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోని దర్శనమిస్తున్నాయనీ రైతులు తమ సమస్యలు వెల్లబుచ్చారు. రైతుల సమస్యలు విన్న కుంభం కృష్ణారెడ్డి వెంటనే రైతుల సమక్షంలో సివిల్ సప్లై అధికారులకు ఫోన్ ద్వారా సమస్యలను వివరించి లారీలను పంపించాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. రైతుల సమస్యలు పరిష్కరిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో నాంపల్లి తహశీల్దార్ గుగులోత్ దేవా సింగ్, ఏఈఓ అనూష, సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, తాజా మాజీ వార్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది బిరుదోజు యాదమ్మ,శేఖర్ రెడ్డి, వ్యవసాయ రైతులు సైదులు, రాములు,వెంకటయ్య,లక్ష్మమ్మ,అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యమంతా దళారుల పాలు..



### కొనుగోలు కేంద్రాల్లో అన్నదాత గోస

- గన్నీ సంచుల కొరత ఓవైపు.. లారీల కొరత మరోవైపు
- రైతులు మిల్లర్ల మధ్య నలిగిపోతున్న ఐకేపీ నిర్వాహకులు
- పూర్తిస్థాయిలో ప్రారంభం కాని కాంటాలు..
- అగ్గువకు మిల్లర్లకు అమ్ముకుంటున్న అన్నదాతలు
- తేమ, తాలు పేరుతో కోత పెడుతున్న వైనం
- కేంద్రాల్లో కొరవడిన వసతులు.. చెట్లే దిక్కు
- సాగు నుంచి విక్రయం వరకు మోసపోతున్న అన్నదాత





తుంగతుర్తి, మే 7(ప్రజాజ్యోతి): తుంగతుర్తి మండల వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు షాక్ తగులుతుంది.

ధాన్యం తీసుకువచ్చి రోజులు గడుస్తున్న అరకొర తప్ప మిగతా అన్ని కేంద్రాల్లోనూ కాంటాలు పూర్తిస్థాయిలో మొదలు కాకపోవడంతో రోజుల తరబడి అక్కడే పడిగాపులు పడాల్సి వస్తున్నదనీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతులు కల్పించక, గన్నీ సంచులు లేక, కొనుగోళ్లు జరగక ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం కాంటాలు కాక.. లారీలు, బస్తాలు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో రైతులకు సమాధానం చెప్పలేక నలిగిపోతున్నామని ఐకెపి నిర్వాహకులు వాపోతున్నారు.అకాల వర్షాలతో ఆరబెట్టిన వడ్లు తడిసి రైతులు మరింత నష్టపోతున్నారు. దీనికి తోడు లారీల కొరతతో ఐకెపి నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు మిల్లర్లను ఆశ్రయిస్తే తేమ, తాలు పేరుతో అగ్గువకు కొంటూ అన్నదాతకు అన్యాయం చేస్తున్నారు.ప్రతికూల వాతావరణంతో అకాల వర్షాలు పడుతుండడం, కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడుస్తుండడం, కాంటాలు కాకపోవడంతో అన్నదాతకు రైస్ మిల్లర్లే దిక్కవుతున్నారు.అష్టకష్టాలు పడి యాసంగిలో సన్న వడ్లు పండించిన రైతులకు ఇప్పుడు ధరల కష్టాలు తప్పడంలేదు. రైస్ మిల్లర్లు బస్తాకు 42 కిలో లే తూకం వేయడం, తేమ పేరుతో అదనంగా మరో కిలో కోత పెడుతుండడంతో రైతులు క్వింటాకు సగటున రూ. 200 వరకు నష్టపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఏ గ్రేడ్ వడ్ల ధర క్వింటాకు రూ. 2,320, సాధారణ రకానికి రూ. 2,300గా ఉంది. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి వసతులు లేకపోవడం, టార్పాలిన్ల కొరతతో వర్షం వస్తే ధాన్యం తడిసిపోయే పరిస్థితి ఉంది. దీంతో చేతికి వచ్చిన పంట నష్టపోవాల్సి వస్తుందనే ఆందోళనతో రైతులు రైస్ మిల్లర్లను ఆశ్రయిస్తున్నారు.

### పలు రైతుల ఆవేదన:

ధాన్యాన్ని ఐకెపి సెంటర్ తీసుకువచ్చి 20 రోజులు అవుతున్న కాంటాలు కాకపోవడంతో అకాలంగా కురిసిన వానకు నానుతూ ..ఎండకు ఎండుతున్నాయి. తడిసినప్పుడల్ల తిర్ల మరల పోతున్నాం,మాకు ఇంకో పనేలేదనీ పలువురు రైతులు చెబుతున్నారు.మబ్బులు పడుతున్నప్పుడల్లా ఒళ్ళు జల్లుమంటుంది. బస్తాలు లేక కాంటాలు ఆలస్యం అవుతుండడంతో కొంతమంది రైతులు చేసేదేమీ లేక దళారులను నమ్మి మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా బస్తాలు, లారీల కొరత లేకుండా చేసి కాంటాలను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఇబ్బందులు తప్పడం లేదు. సాగు నుంచి పంట అమ్ముకునేంత వరకు కష్టాలు తీరడంలేదు. యాసంగిలో అష్టకష్టాలు పడి పండించిన ధాన్యం విక్రయించేందుకు నానా తంటాలు పడుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతలు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్ని కావు.ఓవైపు కొనుగోళ్ళు జరగక, మరోవైపు వాన భయం, ఇంకోవైపు అసౌకర్యాలు వెరిసి రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కంటిమీద కునుకు లేకుండా పోయింది.సర్కారు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు నామమాత్రంగా మారాయి. అయినా వీరి గోస ఎవరు పట్టించుకోవడం లేదు.**

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### అమ్మవారి కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

### ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు

### కోదాడ రామాలయంలో డీఎస్పీ, రూరల్ సీఐ ప్రత్యేక పూజలు

కోదాడ టౌన్, మే (ప్రజాజ్యోతి): శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉ



ండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సిఐ రజిత రెడ్డి లు అన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిలుగా హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతానురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని తిరొక్క పూలతో పుష్పాలంకరణ చేసి అందంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగు బండి. వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్ర. వెంకటనారాయణ జ్ఞాపకార్థం వేలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని రూరల్ సీఐ రజిత రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, జ్యోతి, యర్ర భారతమ్మ, యర్ర. శ్రీనివాసరావు,జ్యోతి,





చంద్రశేఖర్,అనూష,యర్ర వశిష్ట, గాయత్రి, విదిగ్న చారుహాసిని, పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి. వెంకటనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

### చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్

### రాజ్యాంగం మార్చాలని బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి

నడిగూడెం, మే 7, ప్రజాజ్యోతి: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికి అందే విధంగా రాజ్యాంగాన్ని కాపాడా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు.బుధవారం మండలంలోని వల్లాపురంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జై బీమ్, జై సంవినాద్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో, భారత రాజ్యాంగ రచన సమయంలో ఊసేలేని బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తగదన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. వల్లాపూరం,సిరిపురం, నారాయణపురం, కాగిత రామచంద్రపురం, కరివిరాల,పెరకగూడెం, కేశవాపురం, వేణుగోపాలపురం, బృందావనపురం గ్రామాలలో జై బాపూ,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం పురస్కరించుకొని, పాదయాత్ర నిర్వహించి, భారత రాజ్యాంగాన్ని కాపాడుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కె ఆర్ సి పురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, వల్లపురెడ్డి సురేందర్ రెడ్డి,దున్నా శ్రీనివాస్,పల్లా వెంకటరెడ్డి, దేవబత్తిని రమేష్ ప్రసాద్, మొక్కా బిక్షపతి, శెట్టి సతీష్, గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, గుజ్జా అంజి,పాతకోట్ల నాగేశ్వరరావు,మీడిదొడ్డి శ్రీను,నాగిరెడ్డి వీరారెడ్డి, వెంకటరెడ్డి,నాగిరెడ్డి లింగారెడ్డి,అలుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి,అలుగుబెల్లి గురువారెడ్డి,బంధారపు మల్లిఖార్జున్,వెంకట రెడ్డి పాలడుగు ప్రసాద్, అర్జున్ రావు, సుబ్బారావు,పేరెల్లి కోటి,అంజి,వేల్పుల సోమయ్య,కొల్లు నరసింహరావు,దాసరి రవి,పుట్టా రమేష్,రేపాల పురుషోత్తం, బొడ్డు గోవర్ధన్,పుట్టా చంద్రయ్య, కంభంపాటి చైతన్య, చిరంజీవి కంభంపాటి శ్రీను, మాతంగి మాధవరావు, అంజయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నలమాద వీరబాబు, వెంకట్ రెడ్డి, నడిగూడెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లపు గోపాల్, ఆయా గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పై చదువులకు ఆర్థిక సహాయం అందజేసిన పోలిశెట్టి అనిల్

భువనగిరి,మే 7(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం సజీవనగర్ చెందిన్,కొంగల రాజు ఆటో డ్రైవర్ గా జీవితం కొనసాగిస్తూ,తన కూతురు ఉన్నత చదువుల కోసం కొంగల మహేశ్వరీ ని ఎం ఎస్సి పాండిచెరీ,రాష్ట్రంలో చదువుపి స్తున్నాడు.తన ఆర్థిక పరిస్థితి బాగలేకపోయా,ఆటో నడుపుతూ కూతురు భవిష్యత్ కోసం పై



చదువుల కోసం పొలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి,అనిల్ కుమార్ వద్దకు రాగ మహేశ్వరీకీ ఎం ఎస్సి లో కావలిసిన,బుక్స్ మెటీరియల్ కు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/-రూ,ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ లో వారి కుటుంబానికి,అన్ని విధాలుగా అండగా ఉంటానని అన్నారు.అదే విధంగా ఆర్థిక సహాయం అందుకున్న ఆటో డ్రైవర్ అనిల్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నాంపల్లి, మే, 07(ప్రజాజ్యోతి): పేదలకు వైద్యం అందించాలనే సంకల్పంతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిలో భాగంగా మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సహాయ సహకారాలతో మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను 13 మంది లబ్ధిదారులకు గానురూ. 6లక్షల 7వేల చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది.లబ్ధిదారులు రెవల్లి బట్టు శ్రీశైలం రూ.60వేలు, మేళ్లవాయి గండికోట రవి కి రూ. 34వేలు, దామెరకి చెందిన నక్క మల్లయ్య రూ. 60వేలు, దామెర దాసరయ్య రూ. 60వేలు, నరసింహుల గూడెం బల్గురి జయమ్మ రూ. 17వేలు,నేరళ్లపల్లి పొగకు నరసమ్మ రూ. 44వేలు,ఆడ పుల సాయికుమార్ రూ. 60వేలు, బచ్చనబోయిన అనసూయ రూ.24వేలు, పసునూరు శ్వేత వెంకటయ్య రూ. 29వేలు, తుమ్మలపల్లి అన్నపూర్క దానయ్య రూ. 46వేలు, నాంపల్లి పట్టణ వెంకులు రూ. 56వేలు, ఉప్పరిగూడెం కనకాటి యాదయ్య రూ. 57వేలు, పకీర్ పురం ఉగ్గపల్లి వెంకటయ్య కు రూ. 60వేలు ల చుక్కలను అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,జిల్లా యూత్ నాయకులు పెద్దిరెడ్డి రాజు సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేతల కొండల్ యాదవ్,మాజీ సర్పంచ్ మర్రెడ్డి చంద్రారెడ్డి, రాధా రాజశేఖర్ రెడ్డి ,రేవల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య, బట్టు శ్రీను మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నడిగూడెం ఎంపీడీవోగా హరిసింగ్ బాధ్యతలు స్వీకరణ

నడిగూడెం, మే 7, ప్రజాజ్యోతి: నడిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా గుగులోత్ హరిసింగ్ నడిగూడెం ఎంపీడీవో గా మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నేరేడుచర్ల ఎంపిఒగా పనిచేస్తూ నడిగూడెం ఎంపీడీవో గా బదిలీపై వచ్చారు.



నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో హరిసింగ్ ను ఎంపీవో విజయకుమారి, సూపరిండెంట్ ఇమామ్, కార్యాలయం సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## మైనారిటీ గురుకుల విద్యార్థులను
# సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7.** విద్యార్థులు ఇష్టంతో చదివి ఉత్తమ జీవితానికి బాట వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లాలో మైనారిటీ గురుకుల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన, రాష్ట్ర స్థాయిలో ర్యాంకులను సాధించిన విద్యార్థులను బుధవారం తన ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన ఉత్తమ విజయాలతో స్ఫూర్తి పొంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ విజయాలకు కారకులైన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, ఆర్.ఎల్.సి., ప్రిన్సిపాల్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. జిల్లా మంచి పేరు తీసుకోవచ్చినందుకు వారి సేవలను కొనియాడారు. కామారెడ్డి మైనారిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు రెండవ సంవత్సరం బైపిసి లో జబ్రాన్ అలీ 991/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి 7 వ ర్యాంక్, అఫ్రోజ్ 987/1000 మార్కులతో11 వ ర్యాంక్ సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ బాన్సువాడ జూనియర్ కళాశాల విద్యార్థులు తహూర 435/440 మార్కులతో రాష్ట్ర 4వ ర్యాంక్, ఆఫ్తాబ్ 432/440 మార్కులతో రాష్ట్ర స్థాయి 7 వ ర్యాంక్ , ఎంపీసీ లో సాత్విక, రాంచరణ్ 461/470 మార్కులతో రాష్ట్ర 7వ ర్యాంక్ సాధించారని వివరించారు. పదవ తరగతి విద్యార్థులు నిక్షయ్ 581/600, రాహుల్ 575/600 మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్.ఎల్.సి. కిరణ్ గౌడ్, ప్రిన్సిపల్స్ ఇంతియాజ్ అలీ, వెంకటరాములు, ధనలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రాణహిత చేవెళ్ల పథకంకు 23 కోట్ల 15 లక్షను
# మంజూరు చేయడానికి కృషి చేసిన సీఎం

– షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మే 7.** ప్రాణ హిత చేవెళ్ల నిధులు కేటాయింపు హర్ష నీయం, మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డికి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మిషన్ భగీరథ నీటిని మల్లన్న గుట్ట కామారెడ్డికి తరలించిన ఘనత షబ్బీర్ అలీ కే దక్కుతుందన్నారు, మాచారెడ్డి మండల కేంద్రంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ సునావత్ గణేష్ నాయక్, యువజన అధ్యక్షులు రాజిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు, డైరెక్టర్ రాజలింగం, మక్బూల్, రామచంద్రం, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, మైనారిటీ అధ్యక్షులు అస్లాం, గ్రామ అధ్యక్షులు బన్నీ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సీనియర్ నాయకులు మండల యుజన నాయకులు మరియు కార్యకర్తలు గ్రామస్తులు పాలాభిషేకంలో పాల్గొనడం జరిగింది.

## టార్పిలిన్‌లను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలి
### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7.** అధికారులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా టార్ఫాలిన్ లను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌరసరఫరాలు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాలు, సహకార, గ్రామీణాభివృద్ధి, ఆర్డీఓ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో గత ఏడాది కన్నా ఇప్పటివరకు 134% ఎక్కువగా కొనుగోళ్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 446 కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు 35161 రైతుల నుండి 257449.704 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో దొడ్డు రకం ధాన్యం 107343.600 మెట్రిక్ టన్నులు, సన్నరకం 150106.104 మెట్రిక్ టన్నులు కొనుగోలు వేయడం జరిగిందని వివరించారు. ఇప్పటివరకు 597.28 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని, 9410 మంది రైతుల వద్ద నుండి 86331.520 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నకు 43.17 కోట్ల బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు. ఆకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా ఉండేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్ఫాలిన్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లాలో అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యమును త్వరగా కొనుగోలు చేసి ఎక్కువ కాంటా లు, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటుచేసి కొనుగోళ్లు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వీణ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత జన్మోత్సవ వేడుకలు



**బిర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 07** ఆర్యవైశ్య కుల దైవం వాసవి కన్యాకాపరమేశ్వరి జన్మోత్సవ వేడుకలు బుధవారం రోజు బీర్కూరులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘ భవనంలో వాసవి మాత చిత్ర పటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసారు. మంగళహారతులు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కర్ణాకంటి ప్రవీణ్ గుప్తా, కార్యదర్శి రంజిత్, కోశాధికారి ప్రవీణ్, సభ్యులు కందుకుర్తి సంతోష్, సాయినాథ్, నాగరాజు, నర్సింలు, మహాజన్ సంతోష్, గోపినాథ్, రేణికుంటి రమేష్, దారం గంగాధర్, వీరేశం, రాకేష్, సంగమేశ్వర్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు





**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి ప్రతినిధి మే 7** బిబిపేట మండల కేంద్రంలోని శ్రీ నగేరేశ్వర దేవాలయంలో ప్రతిష్ఠింపబడిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి ఉత్సవాల సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు కలశాలతో మార్కండేయ మందిరం నుంచి ప్రధాన వీధుల గుండా తీసుకురావడం జరిగింది తదుపరి అమ్మవారికి అభిషేకాలు మరియు వాసవి మహిళలచే కుంకుమార్చన పూజలు చేయడం జరిగింది. తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదములు మరియు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు సాయంత్రం ఐదున్నర గంటలకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఊరేగింపు బీబీపేట పురవీధుల గుండా తీయబడును అని ఆలయ కమిటీ అధ్యక్షులు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బ యాదగిరి, ఇల్లెందుల ఆంజనేయులు, తొడుపునూరి శ్రీనివాస్, రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఉప్పల సాయికుమార్, బాశెట్టి నాగేశ్వర్ మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు వాసవి క్లబ్ సభ్యులు వాసవి మహిళలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కల్తీ కళ్ళు మత్తు పదార్థాలపై అవగాహన

**ఆర్మూర్, మే7 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్, నిజామాబాద్ సిపి సాయి చైతన్య,ఆదేశాల మేరకుఆర్మూర్ పిఎస్పరిధిలో గలచేపూర్ గ్రామంలో తెలంగాణ యాంటీ నార్కిటిక్స్ బ్యూరో వారి ఆధ్వర్యంలో గంజాయి,కల్తీకల్లు,మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసిపి వెంకటేశ్వర రెడ్డి,యాంటీ నార్కిటిక్ బ్యూరో ఏసిపి,పుష్యన్ కుమార్,ఎక్సైజ్ సిఐ రంజిత్ రావు, ఆర్మూర్ సీఐ సత్యనారాయణ,ఆర్మూర్ ఎస్సై రమేష్, మెడికల్ ఆఫీసర్ కీర్తన, విడిసి చైర్మన్ శ్రీకాంత్, పంచాయతీ సెక్రెటరీ హరికృష్ణ, గ్రామ ప్రజలు,యువకులు, ఆశా వర్కర్లు మహిళా సంఘాలు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రాళ్ల వాన వల్ల నష్టపోయిన
# పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

– ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి డిమాండ్



**రాజంపేట, మే 7 (ప్రజా జ్యోతి)** అకాల వడగళ్ల వాన కారణంగా నష్టపోయిన పంటలను, కళ్లల్లో తడిసిన వడ్లను పరిశీలించేందుకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి బుధవారం రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలోని సందర్శించారు. వడ్ల కళ్ల వద్ద రైతులతో మాట్లాడిన సందర్భంగా, మంగళవారం రాత్రి కురిసిన వడగళ్ల వాన వల్ల కోతకు ముందే ఉన్న వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని ఆయన తెలిపారు. రైతుల నష్టానికి నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే పంట నష్టం నివేదిక ఇవ్వాలని సూచించారు. తడిసిన వడ్ల సంచులను రైస్ మిల్లర్లు వెంటనే దిగువవలసిన అవసరాన్ని వెంకట రమణ రెడ్డి గుర్తుచేశారు. కళ్ళములోని కాంట (కన్వీనియన్స్) ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. తూకం వేసిన వడ్లను రైస్ మిల్లులకు త్వరగా తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, నాయకులు గంగారెడ్డి, బాలు, రాంరెడ్డి, యశ్వంత్, నర్సింలు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలభిషేకం



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 7** బిబిపేట మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలభిషేకం చేయడం జరిగింది. బిబిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుతారి రమేష్ మాట్లాడుతూ రైతు కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల పునర్నిర్మాణానికి 23 కోట్ల మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుతారి రమేష్, ఏఎంసీ చైర్మన్ రాజు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి తప్పిపోయిన
# వ్యక్తి ఎముకల గూడుగా మారాడు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 7.** తాడ్వాయి మండలం నందివాడలో తప్పిపోయిన ఓ వ్యక్తి ఎముకలగూడు లభ్యమైందని తాడ్వాయి ఎస్ఐ.రాజయ్య తెలిపారు.గత 15రోజుల క్రితం మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తులో మంగళవారం సాయంత్రం తప్పిపోయిన అతని డెడ్ బాడీ లభించిందని ఎస్సై తెలిపారు.మతిస్థిమితం సరిగా లేకపోవడంతో నందివాడ అడవి ప్రాంతంలో చిక్కుకోగా అక్కడ నీరు,ఆహారం లేకపోవడంతో.అడవి జంతువులు అతని శరీర భాగాలను తినేయడంతో ఎముకలు దొరికాయన్నారు.

# శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**రుద్రూర్(ప్రజాజ్యోతి):** రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శ్రీనివాస్ శర్మ, రోహిత్ శర్మలచే శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను జరిపించి, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అక్బర్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ తీగుళ్ల గంగామణి రాజవరప్రసాద్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో జాప్యం తగదు: జిల్లా కలెక్టర్

– ధాన్యం నిల్వల కోసం అదనపు గోడౌన్లు గుర్తించాలి – కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్
– రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశం





**ఆర్మూర్ మె 07 ఆర్ సి (ప్రజాజ్యోతి)** ఆర్మూర్,రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకోవడంలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్నివెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించడంతో పాటు, తక్షణమే మిల్లుల వద్ద అన్ లోడింగ్ జరిగేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఆర్మూర్ మండలం పెర్కిట్ శివారులో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు, బాల్కొండ మండల కేంద్రంలో, మోపాల్ మండలం వెంచిర్యాలలో పీఏసీఎస్, ఐకేపీ మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులను పలుకరించి, ధాన్యం అమ్మకం విషయంలో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. కేంద్రాలకు ఎప్పుడు ధాన్యం తీసుకువచ్చారు, ఎన్ని రోజులకు తూకం జరిగింది, కేంద్రాల నిర్వాహకులు సహకరిస్తున్నారా, సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాల రికార్డులను పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైస్ మిల్లుల వద్ద ధాన్యం నిల్వలతో కూడిన వాహనాలు ఎక్కువ సమయం పాటు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకుని నిలువ చేసుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను గుర్తించాలని, హమాలీలు, లారీల కొరత నెలకొనకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా సరిపడా సంఖ్యలో టార్పాలిన్లు సమకూర్చుకోవాలని అన్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. ఇంకనూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలిస్తున్నందున కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా జాప్యం జరుగకుండా చూడాలన్నారు. రైతులు ఇబ్బందులకు గురికాకూడదని, నిర్ణీత గడువు లోపు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యేలా అధికారులందరూ సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఈసారి పెద్ద మొత్తంలో ధాన్యం దిగుమతులు కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున వెంటదివెంట ధాన్యం సేకరణ జరుపుతూ, మిల్లుల వద్ద అన్ లోడింగ్ లో జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఐకేపీ డీపీఎం సాయిలు, స్థానిక అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.

## కుల మతాలు రాజకీయాలకు అతీతంగా దేశం వైపు నిలబడదాం

సిద్దిపేట:మే7(ప్రజాజ్యోతి): పహల్గాంలో విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పే సమయం వచ్చిందని అందుకు దేశ ప్రజలంతా ఏకం కావాలని. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. అజ్మత్




మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లో పహల్గాం ప్రదేశానికి వెళ్లిన టూరిస్టులను అతి. దారుణంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను భారత సైనికులు మట్టుబెట్టాలి. అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు బుద్ధి వచ్చేలా తీవ్రవాద. సంస్థలను ఉగ్రవాదులను ఏరి పారేయాలి అని అన్నారు. ఉగ్రవాదులు తీవ్రవాదులు మన దేశం వైపు చూడాలి .అంటేనే శరీరంలో వణుకు పుట్టాలి. భారత్ సైనికులకు దేవుడు అండగా నిలవాలని దేశ ప్రజలంతా పూజలు ప్రార్థనలు చేయాలి అని అన్నారు. రాగ ద్వేషాలు పక్కనపెట్టి కులాలు మతాలు రాజకీయాలకు అతీతంగా ఇలాంటి సమయంలో దేశం వైపు మనమంతా నిలబడాలి అని అన్నారు. ఉగ్రవాదులను చంపే వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగించాలిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షులు సాదుల సాయి ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పసుపు బియ్యంతో కన్యకాపరమేశ్వరి చిత్రం వేసిన రామకోటి రామరాజు

### అద్భుత చిత్రం అని భక్తుల అభినందనలు

గజ్వేల్ మే 7 ప్రజా జ్యోతి: కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా పసుపు బియ్యాన్ని ఉపయోగించి భారీ కన్యకా పరమేశ్వరి చిత్రాన్ని చిత్రించి తన భక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుణ్ణి సేవించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. నాలో ఉన్న కళకు పదునుపెట్టి ఎన్నో భవంతుని ప్రతిరూపాలు చిత్రించానన్నారు. కన్యాకాపరమేశ్వరి జీవిత చరిత్రను అందరు తెలుసుకోవాలన్నారు. వైష్యుల కుల దైవం. కన్యకా పరమేశ్వరి అన్నారు.




## పంచాయతీ భవనం కలేనా?

### - రాయవరంలో నిలిచిన పంచాయతీ భవనం
### - పట్టించుకోని అధికారులు

జగదేవపూర్, మే 07(ప్రజాజ్యోతి): ఉమ్మడి జగదేవపూర్ మండలంలోని రాయవరం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం



అసంపూర్తిగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి 50 లక్షల పై నిధులు మంజూరు కాగా సదరు కాంట్రాక్టర్ నిర్మాణం పనులను ప్రారంభించారు. కాంట్రాక్టర్ నిర్మాణ పనులు పిల్లర్ల స్థాయిలో వరకు వేశారు. అనంతరం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పంచాయతీ భవనం నిర్మించే స్థలం మాదేనని రోడ్డెక్కారు. నిర్మాణ పనులు నిలుపాలని కోర్టులో కేసు వేశారు. దీంతో భవన నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. సంబంధిత అధికారులు కూడా తమకేం పట్టనట్టుగానే వహరిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ భవనం స్థలం సమస్యను పరిష్కరించి నిర్మాణ పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు

### పంట పొలాలను పరిశీలించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

రాయపోల్ మే 7 ప్రజా జ్యోతి: గత రెండు రోజుల నుండి వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి బుధవారం రాయపోల్ మండలం లోని దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి పంటలను పరిశీలించారు రామారం గ్రామంలో పర్యటించి రైతులకు ధైర్యం చెప్పిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చేతికి వచ్చిన పంట అకాల వర్షాలతో నేల పాలు కావడం బాధాకరమన్నారు.రైతులకు జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన అన్నారు.దుబ్బాక నియోజకవర్గంలో జరిగిన పంట నష్టం వివరాలను వ్యవసాయాధికారుల నుండి తీసుకొని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి రైతులకు వీలైనంత ఎక్కువగా నష్ట పరిహారం ఇప్పిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట సుధాకర్ రాయపోల్ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం. రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు గారి కిష్టారెడ్డి. యువజన నాయకులు దుర్గాప్రసాద్. రమేష్,సాకలి నరసింహులు, ఉసిగారి స్వామి ఎలుక నాగులు, కుమ్మరి నర్సింలు, బక్కోళ్ల సామయ్య, ఎలుక శంకర్ ఎలుక చిన్న సాయిలు తిమ్మన్నగారి మల్లేష్, చంద్రారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



## కోహెడలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### -ఒక్కో ఏడాదిలో ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు %-% మంత్రి వెల్లడి
### -అవినీతి లేకుండా లబ్ధిదారుల ఎంపిక %-% మంత్రి స్పష్టీకరణ
### -సిద్దిపేట జిల్లాలో కొత్తగా 47 వేల మందికి సన్న బియ్యం
### -ఆపరేషన్ సింధూర్ విజయంపై సంబరాలు
### -కోహెడలో కాంగ్రెస్ కార్యకర్తలతో కేక్ కట్ చేసిన మంత్రి

కోహెడ, మే 7 (ప్రజా జ్యోతి): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి %‌ఖ% షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా



జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై 41 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అధికారులకు వివరాలు ఇచ్చిన వెంటనే కళ్యాణలక్ష్మి %‌ఖ% షాదీ ముబారక్ చెక్కులు రిలీజ్ అవుతున్నాయి. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభించిన పథకాలైనా, వాటిని కొనసాగించడమే మా ప్రభుత్వ లక్ష్యం, అని స్పష్టం చేశారు. పెళ్లి అయిన వెంటనే సంబంధిత వివరాలను అధికారులు సేకరించి, నిధులు వెంటనే విడుదల చేయాలని సూచించారు.

### ఇందిరమ్మ ఇళ్లపై కీలక ప్రకటన:

మొదటి విడతలో దరఖాస్తు చేసిన వారికి ఇళ్లు రాకపోతే, రెండు నెలల్లో రెండవ విడత ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. ఒక్కో నియోజకవర్గానికి ప్రతి సంవత్సరం 3500 ఇళ్లు మంజూరవుతున్నాయన్న విషయాన్ని పేర్కొన్నారు. గతంలో 1237 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరై, వాటిలో 443 మాత్రమే లబ్ధిదారులకు అందినట్లు గుర్తుచేశారు. ఇకపై అవినీతి తావు లేకుండా, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మించుకునే వారికి మహిళా సంఘాల నుండి రూ.1 లక్ష రుణం కూడా అందిస్తామన్నారు.

### వినియోగ పథకాల అమలు:

ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సబ్సిడీ, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో 47,000 మంది కొత్త లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందుతోందని వివరించారు.

### ఆపరేషన్ సింధూర్ విజయంపై హర్షం:





జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" విజయంపై కోహెడలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. "భారత సైనికుల ధైర్య సాహసానికి దేశం కృతజ్ఞతలు చెబుతోంది. కేంద్రంలో కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు దేశ భద్రతపై ఏకంగా నిలుస్తున్నాయి," అని మంత్రి తెలిపారు. భారత్ మాతకీ జై నినాదాలతో సంబరాలు నిర్వహించారు.

### పుట్టినరోజు వేడుకలు:

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదినాన్ని కార్యకర్తలు ఘనంగా జరిపారు. కోహెడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి, కార్యకర్తల నుండి శుభాకాంక్షలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్, ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో సురేఖ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి లక్ష యాభై వేలకు పెంచాలి: ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

### -మండలంలో 100మందికి కళ్యాణలక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ

జగదేవపూర్: మే 07(ప్రజాజ్యోతి) గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలను ఆదుకోవడానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని నేడు ఖర్చులు పెరిగిపోవడంతో పేదలు ఇబ్బందులకు గురవుతున్నారని వారిని దృష్టిలో ఉంచుకొని కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లను లక్ష నుండి లక్ష యాభై వేలకు కు పెంచి ఆదుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి అన్నారు. బుధవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన 100 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి మాట్లాడుతూ.. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలను ప్రవేశపెట్టగా, మాజీ సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతు బంధు వంటి పథకాలను క్రికారం చుట్టారని కొనియాడారు. కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు చెక్కులను వారివారి బ్యాంకు ఖాతాలో వేసుకోవాలని సూచించారు.అనంతరం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ..పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రాసేన రెడ్డి, తహసీల్దార్ నిర్మల, డీటీ రఘువీరారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహేందర్ రెడ్డి, కొంపల్లి కరుణాకర్, ధర్మారం మల్లేశం, గుబ్బ శ్రీనివాస్, అమర రాము, చంద్రశేఖర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,యాదవ్ రెడ్డి, నర్సింహ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అజీజ్ తదితరులు ఉన్నారు.

## తూప్రాన్ లో ఘనంగా రవీంద్ర నాథ్ ఠాగూర్ జయంతి, అల్లూరి వర్ధంతి

తూప్రాన్, ప్రజాజ్యోతి, మే 7: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు విశ్వకవి రవీంద్ర నాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు తూప్రాన్ లోని శివ శిశాని పంక్షన్ హల్ లో బుధవారం ఉదయం ఠాగూర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ రవీంద్ర నాథ్ ఠాగూర్ 7 మే 1861 న జన్మించి%-% 7 ఆగస్టు 1941 వరకు జీవించి ఉన్నాడని అన్నారు. ఠాగూర్ బెంగాలీ బహుముఖ ప్రజ్ఞశాలి, కవి, రచయిత, నాటక రచయిత, స్వరకర్త, తత్వవేత్త, సామాజిక సంస్కర్త మరియు బెంగాల్ పునరుజ్జీవనోద్యమ నాయకుడు అని అన్నారు. ఆయన 19వ శతాబ్దపు చివరి మరియు 20వ శతాబ్దపు ప్రారంభంలో సందర్భోచిత ఆధునిక వాదంతో బెంగాలీ సాహిత్యం మరియు సంగీతాన్ని అలాగే భారతీయ కళను పునర్నిర్మించారు అని తెలిపారు. గీతాంజలియొక్క "లోతైన సున్నితమైన, తాజా మరియు అందమైన" కవిత్వ రచయిత. 1913లో, ఠాగూర్ నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి యూరోపియన్ కాని వ్యక్తిగా, మరియు సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నారని అన్నారు. ఠాగూర్ కవితా గీతాలను ఆధ్యాత్మిక మరియు పాదరస వాదంగా చూశారన్నారు. ఆయన రాసిన సొగసైన గద్య భారత ఉప ఖండంలో విస్తృతంగా ప్రాచుర్యం పొందాయన్నారు. ఆయన రాయల్ ఆసియాటిక్ సొసైటీలోఫెల్లో గా పని చేశారని తెలిపారు. ఠాగూర్ను గురుదేవ్, కోబిగురు మరియు బిస్వోకోబి అనే సంజ్ఞామానం పిలుస్తారన్నారు. అనంతరం ఠాగూర్ యువసేన అధ్యక్షుడు చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ కలకత్తాకు చెందిన బెంగాలీ బ్రాహ్మణుడు ఠాగూర్ ఎనిమిదేళ్ల వయసులో కవిత్వం రాశారన్నారు. పదహారేళ్ల వయసులో ఆయన తన మొదటి గణనీయమైన కవితలను విడుదల చేశారన్నారు. తన మొదటి చిన్న కథలు, నాటకాలకు పట్టభద్రుడయ్యాడు. ఠాగూర్ మానవతావాది, సార్వత్రికవాది, అంతర్జాతీయవాది, జాతీయవాదం తో విశ్వకవిగా పేరు ప్రఖ్యాతులు సముపార్జించాడని అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్వాతంత్ర్యం కోసం పోరాడి అశువులు బాసిన యోధుడి వర్ధంతి సందర్భంగా ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, ఠాగూర్ యువసేన అధ్యక్షుడు చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్, జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గిరెడ్డి భాస్కర్ గౌడ్, శివ, హుస్సేన్, నాగరాజు, మోటార్ మెకానిక్ రవి, వంగ భాస్కర్ రెడ్డి క్యాటరింగ్, సి.ఆర్.హరీష్ వర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

చిన్నకోడూర్, మే 7 (ప్రజాజ్యోతి): మండల పరిధిమాచాపూర్, రామంచ గ్రామాలలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలి.అమ్మవారి దయతో వచ్చే సంవత్సరం కూడా మంచిగా కాలం కావాలి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో మన దేశ సైనికులు పాకిస్తాన్ తో వీరోచితంగా పోరాడి మన దేశానికి విజయంచేకూరాలని ఆకాంక్షిస్తున్న. ఒకప్పుడు మన మాచాపూర్ గ్రామం చెరువు నిండాలంటే కష్టంల్లే ఆట ఆడేవాళ్ళు కానీ ఇవ్వాళా కాళేశ్వరం కట్టి .రంగనాయక సాగర్ కట్టిన తర్వాత ఏడాదికి రెండు పంటలు పండించుకుంటున్నారు.మహిళలకు 2500 పత్తాలేదు, రైతు బంధు, కెసిఆర్ కిట్టు, బతుకమ్మ చీరలు బందయిపోయాయి. కల్యాణలక్ష్మికి తులం బంగారం కలుపుతాం అన్నారు కానీ పిల్లలు పుట్టిన చెక్ రావడం లేదు.ఇదేళ్లు ఈ ప్రభుత్వం పాలన చెయ్యాలె అప్పుడే ప్రజలకు పాలేందో, నీళ్ళందో అర్థం అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్యానెల్ న్యాయవాదులు, పిఎల్వీలతో సమావేశమైన సీనియర్ సివిల్ జడ్జి

జహీరాబాద్, మే 07( ప్రజా జ్యోతి న్యూస్ ): జూన్ 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను పునస్కరించుకొని స్థానిక కోర్టు ఆవరణలో ప్యానెల్ న్యాయవాదులు మరియు పి.ఎల్.వి లతో సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీమతి జి. కవిత దేవి సమావేశమయ్యారు. న్యాయమూర్తి మాట్లాడుతూ రాజి మార్గం ద్వారా రాజీ



పడదగ్గ కేసులను గుర్తించి సత్వర పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు. బాధితులు, కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా కేసు రాజీ చేసుకునేలా ప్యానెల్ న్యాయవాదులు మరియు పి.ఎల్.విలు సహకరించాలని సూచించారు. అలాగే లోక్ అదాలత్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కేసుల సత్వర పరిష్కారమార్గం చూపాలని సూచించారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా బాధితుల మరియు కక్షిదారుల విలువైన సమయాన్ని, డబ్బును ఆదాచేసిన వారమవుతామని అన్నారు. కార్యక్రమంలో ప్యానెల్ న్యాయ వాదులు మరియు పి.ఎల్.వి లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం..

### రోడ్డెక్కిన అన్నదాతలు

వెల్దుర్తి, ప్రజాజ్యోతి, మే 7: వెల్దుర్తి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు రోడ్డు ఎక్కి నిరసన తెలిపారు. మంగళవారం మండలంలోని కుకునూర్ గ్రామంలో అన్నదాతలు రోడ్డు పై ధర్నా చేపట్టారు.కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోసి చాలా రోజులు అవుతున్నా ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవలేదని రైతులు





ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యారని, రైతులు ఇబ్బంది పడుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులకు ఫోటోలకే ఫోజులు ఇవ్వడం మాత్రమే తెలుసని రైతన్నలు మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో కనీసం కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోవడం దారుణమన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## పెళ్లి వేదికపైనే జన్మదిన వేడుకలు జరుపుకున్న మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, మే 7: స్థానిక మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి బుధవారం తన జన్మదిన వేడుకలను మండల పరిధిలోని డీఎన్టో తండాలో గిరిజన వధూవరుల వేదికపైనే



జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పేదింటి ఆడపడుచుల కోసం కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టడంతో భూపాల్ రెడ్డి తన జన్మదిన వేడుకలను గిరిజన వధూవరుల పెళ్లి వేదికపై జరుపుకుంటున్నట్లు తెలిపారు.న ఈ సందర్భంగా నూతన వధూవరుల కుటుంబ సభ్యులు ఎం. భూపాల్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలుకడమే కాకుండా తాము జరుపుకునే పెళ్లి వేదికపైనే మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయిరవీందర్నాయక్, గం గాపూర్ పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు నవాబ్, నాయకులు మల్గొండ, అంజాగౌడ్, తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.5వేల సాయం



**తాండూర్ మే 7 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మధికంటి పెద్ద ఉషేనప్ప అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్.సి గౌడ్ అందుబాటులో లేకపోయినప్పటికి మృతుడు ఉషేనప్ప అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయంగా రూ.5000 వేల రూపాయలను మల్కాపూర్ గ్రామ పెద్దలు, యువ నాయకులు, ఆర్.సీగౌడ్ యువసేన సభ్యుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ సర్పంచ్

- పని చేసిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వరు
- అల్లాపూర్ మాజీ సర్పంచ్ నందిని యాదయ్య గౌడ్



**తాండూర్, మే 7 ప్రజా జ్యోతి :** సార్వత్రిక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గెలుపు కోసం పనిచేసినప్పటికీ మాకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నందిని గౌడ్, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య గౌడ్ లు పేర్కొన్నారు. బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేస్తూ తన రాజీనామా లేఖను తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్పకు అందజేసి తన గోడును వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలుగా కూడా మాకు గుర్తింపు లేని చోట మేము ఉండలేమని చెప్పారు. ఇదివరకు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలో గాని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని వాపోయారు.

## కెపిహెచ్బి ఐదవ ఫేసులో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం అందించిన సంక్షేమ సంఘం నాయకులు



**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లిలోని కెపిహెచ్బి డివిజన్ ఐదవ ఫేస్ సంక్షేమ సంఘం నాయకులు కాలనీలో ఎదుర్కొంటున్న పలు మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులతో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ ఈటెల రాజేందర్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తక్షణమే సిఫార్సులు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ముక్కంటి, ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, సభ్యులు వివి రావు, డివిఎస్ రాజు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి,మే 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో గల శ్రీ సీతారామంజనేయ దేవాలయం లో ఆర్య వైశ్య మహాసభ, ఐ వి ఎఫ్,ఐక్య వేదిక, ఆర్య వైశ్య



సంఘం చందానగర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన కళశ యాత్ర మరియు కుంకుమ పూజ కార్యక్రమంలో కార్పొ రేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందాన గర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు పబ్బ మల్లేష్ గుప్త .పసుమర్తి శ్రీనివాస్ గుప్త,దారా లక్ష్మణ్ గుప్త. కే ఎస్ సంపత్ కుమార్ గుప్త.జయకృష్ణ గుప్త. నటరాజ్ గుప్తా,బడంపేట్ వెంకటేష్ గుప్త,వనమా శ్రీనివాస్ గుప్త,పబ్బ శ్రీనివాస్ గుప్త, ఐత భాస్కర్ గుప్త,చిన్నం సత్యనారాయణ గుప్త. కోటేశ్వర రావు. పృథ్వీ గుప్త, కే వి గుప్త, జయకిశోర్ గుప్త,నటరాజు గుప్త,లక్ష్మి అన్నపూర్ణ,గాయత్రీ. లలిత సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్టలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన కళశ యాత్ర, కుంకుమ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, లక్ష్మీ నర్సయ్య, రమేష్ గుప్తా, స్వామి, ప్రవీణ్, శంకర్, నర్సింహ, నరేందర్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగము ఆవశ్యకతపై వర్క్ షాప్

- రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం లేదు
- దేశంలో అధికారంలో ఉన్న ఏ ఒక్క పార్టీ రాజ్యాంగాన్ని అమలు పరచడంలేదు
- ప్రతి పార్టీ రాజ్యాంగ సవరణలు మీద దృష్టి తప్ప అమలు చేయడంలేదు....

ఆవేదన వ్యక్త పరిచిన కవులు, కళాకారులు

- రాజ్యాంగం ఆవశ్యకత వంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన దరువు అంజన్నకు వక్తల అభినందనలు



**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో కూకట్ పల్లి చిత్తారమ్మ ఫంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కవులు ,కళాకారులు, పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి గాయకులు దరువు అంజన్నను అభినందిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని, కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదు అని, రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిగితే సమానత్వం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు, మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని అన్నారు. ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, పాశం యాదగిరి, బత్తుల సిద్దేశ్వర్ పటేల్, ఆస్కాని మారుతి సాగర్, సృజన హాస్పిటల్ డైరెక్టర్ విజయ్, కవి గాయకులు జిలకర శ్రీనివాస్, సొంటి రెడ్డి పున్నా రెడ్డి, గడ్డమీది బాల్ రాజ్, సి పి ఎం నాయకుడు ఉమా మహేష్, అంజి బాబు, కవులు, కళాకారులు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో వృద్ధి చెందాలి

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి





**షాబాద్ మే 7(ప్రజా జ్యోతి) :** ఇంటి లోపల అలంకరణకు సంబంధించిన అన్ని రకాల మెటీరియల్ అందిస్తున్న (శ్రీనివాస ట్రేడర్స్) వారు ప్రజలకు నాన్యతతో పాటు తక్కువ ధరకు అందించాలని %ఖఉజు% వీర్లపల్లి శెంకర్ తెలిపారు. షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్ వైఫై బావర్చి హోటల్ పక్కన మల్లికార్జున కాలనీలో నంగి అంజయ్య తనయుడు నంగి సుధాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస ట్రేడర్స్ ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ పట్నం నరేందర్ రెడ్డి లంచానంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడుస్తున్న కాలనుగుణంగా యువత స్వయం ఉపాధితో ముందుకు సాగడం అభినందనీయం అని అన్నారు. నూతన గృహలకు ఇంటిరియర్ డిజైన్స్ లో నాణ్యత, ప్రమాణాలతో కూడిన వస్తువులను ఉపయోగించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. ఈ ఆధునిక యుగం లో గృహలకు అందంగా తీర్చి దిద్దెందుకు అందరు కోరుకుంటారని అందుకు గాను జిల్లేడు చౌదర్ గూడెం మండలం చేగిరెడ్డి ఘనపురం కు చెందిన నంగి సుధాకర్ 12 సంవత్సరాలనుండి ఇంటిరియర్ డిజైన్స్ పై అనుభవం కలిగి ఈ రోజు షాద్ నగర్ పట్టణం లో శ్రీనివాస ట్రేడర్స్ ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని కొనియాడారు. ఇంటిరియర్ డిజైన్స్ లో స్కాబ్ ఫోల్డింగ్, పాలో సీలింగ్, వాల్ పన్నింగ్, వాల్ పేపర్, పీవీసీ %గీచీబీ% సీలింగ్, లాంటి పనులలో 12 సంవత్సరాల అనుభవం కలిగిన నంగి సుధాకర్ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా అతిధులకు ప్రొప్రైటర్ నంగి అంజయ్య, నంగి సుధాకర్ పూలబొకే, శాలువాలతో సన్మానించారు. ఈ ప్రారంభోత్సవం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బచ్చలి నరసింహ, రఘు నాయక్, మొహమ్మద్ ఇబ్రహీం, నవీన్ చారి, గోదా మాదవులు, రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ ఎస్సి సెల్ అధ్యక్షులు రమేష్, శంషాబాద్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, ఉపాధ్యక్షులు రమేష్, షాద్నగర్ నిజయోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత,చేగిరెడ్డి ఘనపురం మాజీ సర్పంచ్ మొగ్గలి శివ,కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,శేకర్ గౌడ్,సత్యనారాయణ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, రాకేష్, సంజు,గొల్ల నవీన్,నల్లమోని శ్రీధర్, మంచిర్యాల సురేష్, సాయిలు, యాదయ్య,ముబారక్ అలీ ఖాన్, మహబూబ్, ఖదిర్,అఫ్రోజ్, జెర్నలిస్ట్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ బాధిత మహిళల ప్రతీకారానికి చిహ్నమే ఆపరేషన్ సింధుర్

ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులను ఉగ్రవాదులు అతి కిరాతకంగా చంపిన విషయం విదితమే. ఈ దాడిలో కేవలం పురుషులను మాత్రమే చంపి మహిళలకు వారి పసుపుకుంకుమలు దూరం చేసారు. ఈ బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు రంగంలోకి దిగిన భారత సైన్యం వారి నుదిటిన ఏ సింధూరాన్నైతే చెరిపేశారని ఉగ్రవాదులు విర్రవీగారో వారి మనుగడనే లేకుండా 'ఆపరేషన్ సింధూర్' పేరుతో భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపు దాడులు చేసి విజయవంతంగా ధ్వంసం చేసిన సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తాలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ నాయకులతో కలిసి భారత్ మాతాకి జై, పాకిస్తాన్ డౌన్ డౌన్ నినాదాలతో టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉగ్రవాదుల కవ్వింపు చర్యలకు చూస్తూ ఊరుకున్నాం, దాడులు చేస్తున్నా సహించాం.. కానీ కళ్లెదుటే కట్టుకున్న వాళ్లను కాల్చేసి దిక్కున్నచోట చెప్పుకోమంటే ఎలా ఊరుకుంటాం. ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి జోహార్లు అని అన్నారు. ఉగ్రవాదుల పేహల్గామ్ దాడికి కౌంటర్గా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధుర్ విజయవంతం అయిన సందర్భంగా ఆల్విన్ కాలనీలో పెద్ద ఎత్తున సంబరాలు చేపట్టాం అని తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రవీందర్ యాదవ్‌కు పార్టీలో సముచిత స్థానం

- రాజకీయంగా రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంది
- మాజీ మంత్రి హరీష్ రావు ప్రశంసలు



**శేరిలింగంపల్లి, మే 07 (ప్రజాజ్యోతి):** ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్‌కు మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీష్ రావు సూచించారు. పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో ఆయనను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో జరిగిన వివాదం నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు.రవీందర్ యాదవ్ ముందుండి పోరాడారని హరీష్ రావుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరించారు. స్థానికంగా మంచి పేరున్న యువనేతగా రవీందర్ యాదవ్ ఎదుగుతున్నారని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. శేరిలింగంపల్లిలోని ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారు.ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లుగా తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలుపును ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంతో పని చేస్తామని వెల్లడించారు.

# వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, మే 07 (ప్రజా జ్యోతి) :** వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడలో శ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు శ్రీ వెంకటేశ్వర దేవాలయ కార్యవర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్ఞాన వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గంధం గూడలో ఈ దేవాలయం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది అన్నారు. ఈ గ్రామంలో ఏ కార్యక్రమం చేసిన మొదటగా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకొని మొదలుపెడతారని ఇది ఆనవాయితీగా వస్తుందని అన్నారు. వెంకటేశ్వర స్వామి ప్రతి ఒక్కరిపై ఉండే వర్షాలు విరివిగా పడి, పంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగే విధంగా స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్ రెడ్డి, సాగర్ గౌడ్, కృష్ణారెడ్డి, నరేష్ గౌడ్, రామేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి

– సిఐటియు మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్

– బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర కు సమ్మె నోటీసు అందజేసిన సిఐటియు నాయకులు



**రాజేంద్రనగర్, మే 07 (ప్రజా జ్యోతి) :** మే 20న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు గండిపేట్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. మే 20వ తారీకు జరిగే సమ్మె నోటీసును గండిపేట్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రకు సమ్మె నోటీసు ఇచ్చి, అనంతరం సమ్మె వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన సిఐటియు నాయకులు. ఈ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన 5% ఉన్న పెట్టుబడిదారుల వద్ద 70 % ఆదాయం జమకాగ, 50% ప్రజల వద్ద కేవలం 3%మాత్రమే ఉండి రోజు పూట గడబడమే కష్టంగా మారిందని అన్నారు. పేదరికం 17% కి పెరిగింది పెరిగిన ద్రవయోల్బణం పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు కార్మిక, పేద ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి. జవాన్లు సురేష్. సుభాష్. నరేందర్. జగన్. రామాంజనేయులు. నవీన్. రాము. తోఫిక్. శ్రీను కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

జగిత్యాల్ టౌన్,మే 7, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని రామ్ బజార్ లోని వాసవి మాత ఆలయంలో వాసవి మాత జయంతి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ, ఉత్సవమూర్తికి పల్లకి సేవ, ఫల పంచామృత





అభిషేకం, వసంత రుతువులో లభ్యమయ్యే, ఆమ్ర, పలరసాభిషేకం, దాదాపు 500 మంది సామూహిక కుంకుమార్చన లో పాల్గొన్నారు. సభాపతి బ్రహ్మశ్రీ తిగుల్ల విష శర్మ కుంకుమార్చన ఘనంగా జరిపించారు అనిసామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు . కార్యక్రమం అనంతరం మహా అన్నప్రసాదం వితరణ చేశారు . సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న సువాసిన్లకు లక్కీ డ్రా ద్వారా 11 మందిని ఎంపిక చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గం, మాతలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- మెట్ పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ**

కోరుట్ల, మే 07, ప్రజాజ్యోతి ప్రతినిధి:

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మెట్పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్ లను




ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పి రాములు, సి.ఐ అనిల్ కుమార్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, శ్రీకాంత్ లు ఉన్నారు.

## అక్రమ వలసదారులను తరలించాలి

ఆర్డిఓకు విజ్ఞప్తి చేసిన బిజెపి నాయకులు

కోరుట్ల మే 07 ప్రజాజ్యోతి ప్రతినిధి

కోరుట్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ విదేశీయులను గుర్తించి వారి దేశాలకు పంపించాలని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల ఆర్డిఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇటీవల పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల నుండి అక్రమంగా ప్రవేశించిన వలసదారులు ఉన్నారన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయని అన్నారు. వీరి వల్ల భవిష్యత్తులో భద్రత సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి వెంటనే స్పందించి వలసదారులుగా వచ్చి అక్రమంగా నివాసముంటున్న విదేశీయులను గుర్తించి వారి గుర్తింపు పత్రలను విచారణ చేసి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని వారిని సొంత దేశాలకు పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సిరియస్ గా విషయాన్ని పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా నాయకులు ఇందూరి తిరుమల వాసు, సుదవేనీ మహేష్, అధ్యక్షులు ఎర్ర రాజేందర్, ఓల్లోజి నగేష్, సాడిగే మహేష్, కలాల సాయి చంద్, మేకల గణేష్, దమ్మ సంతోష్, మండల నాయకులు రాజేందర్ రెడ్డి, ప్రశాంత్, రాహుల్ గౌడ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బుద్ధ పూర్ణిమ మహోత్సవాన్ని విజయవంతం చేద్దాం

కోరుట్ల మే 07 ప్రజాజ్యోతి ప్రతినిధి:

ప్రపంచ మానవాళి చరిత్రలో అత్యంత గొప్ప ఆద్యాత్మిక గురువు తథాగత గౌతమ బుద్ధుడి జన్మదినం వైశాఖ పౌర్ణమి సందర్భంగా



ఈనెల12,వ తేదీన మెట్పల్లిలో నిర్వహించనున్న బుద్ధ పూర్ణిమ మహోత్సవమును విజయవంతం చేద్దామని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, వుయ్యాల నర్సయ్యలతో పాటు నిర్వహాకులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి మహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ బుద్ధ భగవానుని జ్ఞానాన్ని 84 వేల స్థూపాలపై చెక్కించి అనేక శిలశాసనాల ద్వారా వ్యాప్తి చేశారని సమత, ప్రజ్ఞ, కరుణ ద్వారా కామ, క్రోధ, లోభ, అసూయ ద్వేషాలను జయించే సత్యాన్ని గ్రహించిన మౌర్య చక్రవర్తి అశోకుడు, విశ్వజ్ఞాని బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ లు బౌద్ధం స్వీకరించారని స్వేచ్ఛ, సమానత్వం, సోదరబావంను ప్రభోదించేది బౌద్ధమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నవయాన బుద్దిస్ట్ సొసైటీ అధ్యక్షులు దయ్య రఘువీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, ఎన్ఎచ్ఎఫ్ అధ్యక్షులు షాహేద్ మహ్మద్ షేక్, అపీస్, అంబేద్కర్ సంఘాల డివిజన్ అధ్యక్షులు వుయ్యాల శోభన్, మాల మాదిగ కుల సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగారపు రాజేష్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్, నాయకులు గౌరుమంతుల సత్తయ్య, నీరటి నరేందర్, సామల్ల వేణు, గాలి నరేష్, మారంపల్లి నర్సయ్య, ముత్తయ్య, రాజయ్యలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు

సుల్తానాబాద్ మే 7 (ప్రజా జ్యోతి):

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు. ఏడవ వార్షికోత్సవ వేడుకలు సుల్తానాబాద్ పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో బుధవారం అంగరంగ వైభవంగా



కన్నుల పండువగ జరిగాయి... ఈ సందర్భం గా దేవాలయంలో అర్చకులు ఉప్పర మల్యాల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు రామయ్య , పోలాస అశోక్ , సుబ్రమణ్యం , అంజు , ప్రత్యేక పూజలు చేశారు, గణేష్ పూజతో ప్రారంభం కాగా హెూమం, కుంకుమ పూజలు , అమ్మవారికి పాలాభిషేకం, ఓడి బియ్యం ,అమ్మవారి పల్లకి సేవ వేడుకలు ఘనంగా జరిగాయి.. హెూమం పూజ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి లతా,, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి సత్తెమ్మ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి , పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి శంకర్ , కొల్లూరి జనార్ధన్ వసంత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్, మాడు రి ప్రసాద్, అయితు రమేష్ , ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి , పల్లకిషన్ , శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ , అల్లంకి నందన్న , కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్ , తోడుపునూరి రాజేంద్రప్రసాద్ , పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య యూత్ అధ్యక్షుడు పల్ల అనిల్, వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్ , సిరిపురం రమేష్ , పుల్లూరి రమేష్ , రామిడి రవీందర్ పలువురు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి పనులు కట్టు దిట్టంగా చేపట్టాలి

మే 20 నాటికి లబ్ధిదారులకు 2బీహెచ్ కే ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలి

తడి చెత్త, పోడి చెత్త సేకరణపై విస్తృత ప్రచారం కల్పించాలి

పట్టణంలో ఆస్తి పన్ను 6 కోట్లకు పెంచుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి), మే 07:

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే పట్టణ అభివృద్ధి పనులను కట్టుదుట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష





నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీవరేజి లైన్ మొదలగు మౌలిక వసతుల పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగు నీటి సరఫరా పకడ్బందిగా ప్రతి ఇంటికి జరుగుతుందో లెదో పరిశీలించి 15 రోజులలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి లబ్ధిదారుని పేరు పై విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలని, మే 20 నాటికి లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 2 బీ.హెచ్.కే ఇంటికి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 25 కిలో మీటర్ల పైప్ లైన్, 3 ట్యాంకులు, 2 వేల ఇండ్లకు కనెక్షన్ మంజూరు జరిగిందని , వీటిని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనుల పై నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో పట్టణ ప్రగతిని అంచనా వేస్తూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా కూడా త్రాగు నీరు ఇబ్బంది రావద్దని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొవాలని కలెక్టర్ సూచించారు. మే చివరి నాటికి పెద్దపల్లి పట్టణంలో ఎక్కడా డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి టౌన్ లో కమర్షియల్ కార్యకలాపాలు జరుగుతున్న భవనాలు, ప్రజల నివాసాల నుంచి వసూలు చేసే ఆస్తి పన్నును సమీక్షించుకోవాలని, సంవత్సరానికి కనీసం 6 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు జరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పట్టణంలో ఉన్న లేఔట్ ప్రతిపాదనల పై కలెక్టర్ చర్చించారు. పట్టణంలో ఎక్కడా కూడా అక్రమ లెఔట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ నుంచి తీసుకున్న అనుమతి కంటే అధికంగా ఫ్లోర్ నిర్మించే వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పై కలెక్టర్ సమీక్షిస్తూ, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం పై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు 100% సేగ్రిగేషన్ సాధ్యం కావాలని అన్నారు. ప్రజల ముందే చెత్త వెసి తడి చెత్త, పోడి చెత్త వేరు చేయడంలో మున్సిపల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను చూపించాలని వేరు వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించే ప్రజలను సన్మానించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా విద్యుత్ 3వ వైర్ లేకుండా ఉండటానికి వీలు లేదని అన్నారు. పట్టణంలో 3వ విద్యుత్ వైర్ పెండింగ్ ఉన్న చోట్ల వెంటనే చేపట్టాలని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ అధికారులతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఆర్మీ అధికారికి సన్మానం

కోరుట్ల మే 07 ప్రజాజ్యోతి ప్రతినిధి:

కేరళ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కోరుట్ల ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ అధికారి మల్లేష్ యాదవ్ ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అన్నం అనిల్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలైనా అర్పించాడనికి సిద్ధమై, ఆర్మీలో చేరి పదిహేడు సంవత్సరాలుగా దేశం కోసం అహర్నిశలు కృషి చేసి రిటైర్ అయిన మల్లేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్



అధ్యక్షుడు గుండేటి రాజశేఖర్, చింతకింది శేఖర్, బట్టు సునీల్, ఆడెపు వెంకన్న, కరణ్ సింగ్, గిన్నెల విద్యాసాగర్, ఎక్కాల్ దేవి రవి, రఘు, గుండేటి ఆనంద్, ప్రవీణ్, శంకర్, రమేష్, కోనేటి వెంకటేష్, కొత్తరాజు, గిరిదర్ తదితర వాకర్స్ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా సంకు సుధాకర్ జన్మదిన వేడుకలు

100 మంది మహిళలకు చీరెలు పంపిణీ

కోరుట్ల మే 07 ప్రజాజ్యోతి ప్రతినిధి:

కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు, ముంబై ఆంధ్ర మహాసభ మాజీ అధ్యక్షులు, కాశీ పద్మశాలి అన్నసత్రము సెక్రెటరి సంకు



సుధాకర్ 61,వ జన్మదిన వేడుకలు పట్టణంలోని పద్మశాలి కళ్యాణ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న 100 మంది మహిళలకు సంకు సుధాకర్ చీరెలు పంపిణీ చేశారు. అనంతరం విందు భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, ముంబై పద్మశాలి సంఘ కార్యవర్గం, పద్మశాలి రాష్ట్ర జిల్లా నాయకులు, పట్టణ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారస్థులు, పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన అభిమానులు, బంధువులు, కుటుంబ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సముచితం కాదు

**డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరహరి , రాంమోహన్**

కరీంనగర్ బ్యూరో, మే 07, (ప్రజాజ్యోతి):

ఉద్యోగుల వల్లనే రాష్ట్రం అప్పులపాలవుతందనే విధంగా , ఉద్యోగస్తులు ఏవేవో గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నారనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు మాట్లాడడం శోచనీయమని కరీంనగర్ జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆవాల నరహరి ప్రధాన కార్యదర్శి చకినాల రాంమోహన్‌లు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉద్యోగులుగా కొత్త కొత్త కోరికలు ఏమీ కోరడం లేదని ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన పెండింగ్ డీఏలను రెండు సంవత్సరాలుగా రావాల్సిన పీఆర్సీ లను మాత్రమే అడుగుతున్నామని , అలాగే మేము దాచుకున్న జీపీఎఫ్ , జీఎల్ఐసీ డబ్బులను సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే ఇవ్వమని అడుగుతున్నామని అన్నారు. ఇవి కూడా ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిందనే విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఒక్కమాట ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరొక మాట మాట్లాడడం సముచితం కాదని అన్నారు . ప్రజల్లో ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ద్వేషాన్ని రగిల్చి , ప్రజలకు ఉద్యోగులకు మధ్య విభేదాలు సృష్టించే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ఉద్యోగ , ఉపాధ్యాయులవల్ల రాష్ట్రం ఎప్పుడూ అప్పుల పాలు కాదని , దివాలా తీయదని పాలకుల అనాలోచిత నిర్ణయాల వలన , అసమంజస పథకాల వల్ల మాత్రమే అప్పులపాలవతుందనే విషయాన్ని గమనించాలని అన్నారు. ప్రజలకు మేలు కలిగే ఎలాంటి పథకాలకైనా ఉద్యోగులు వ్యతిరేకం కాదని కానీ అవి న్యాయబద్ధంగా సరైన , అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందేలా ప్రభుత్వం చూడాలని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా మాట్లాడిన మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న డీఏ బకాయిలు, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు , రిటైర్మెంట్ ఐన ఉద్యోగులకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ , జీపీఎస్ పార్టు ఫైనల్ బిల్లులు వెంటనే మంజూరు చేసి పీఆర్సీ నివేదికను తెప్పించుకుని అమలు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవన్నారు.

### కరీంనగర్ రూరల్ సిఐ గా నిరంజన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

కరీంనగర్ క్రైం,మే 07,ప్రజాజ్యోతి:



కరీంనగర్ రూరల్ సిఐ గా ఎ.నిరంజన్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు రూరల్ సిఐ గా పని చేసిన ప్రదీప్ కుమార్ ఐజి కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి,ఈ సందర్భంగా సిఐ ఎ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు.శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానని గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకి టౌన్ ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

**ప్రతి రోజు కనీసం 6 లారీల నుండి 8 లారీల ధాన్యం లోడ్ తరలించాలి**

**కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు**

**అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి(ప్రజాజ్యోతి):

యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని ముత్తారం, మచ్చుపేట, పారుపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, పెద్దరాత్ పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు



కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు





అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని , ఎక్కడ హమాలీల , రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ముత్తారం మండల హెడ్ క్వార్టర్ లో జరుగుతున్న వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీష్ రావు, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ పరీక్ష ఫలితాలలో మిస్టు విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి మే7(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో బీటెక్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ బుధవారం తెలియజేశారు. గత ఫిబ్రవరిలో నిర్వహించిన బీటెక్ మొదటి సంవత్సరం,మొదటి సెమిస్టర్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించినారు. ఫలితాలు సాధించిన వారిలో సి.ఎస్.సి విభాగం నుండి కటారు నేహా శ్రీవల్లి9.40, అంబటి సత్య శ్రీ 9.50, మేకల ప్రవళిక 9.30, సి.ఎస్.ఎం విభాగం నుండి మలిశెట్టి భవాని 9.15, సూరనేని అఖిల9.15, పగిడిపల్లి సరేనా రోసలిన్8.95, పంబి రోజా 8.95, చీపు దర్శిని 8.80, లక్కదాసు స్వాతి8.80, రాపోలు నాగ హిందూమతి 8.80, చిత్రాల గౌతమి 8.80, పగిలి పల్లవి 8.80,



ఈ.సీ.ఈ విభాగం నుండి నాయుడు రుచిత 9.10, షేక్ ఇజాజ్ 9.15, తొర్లపాటి జ్యోతి 9.00, ఈ.ఈ.ఈ విభాగం నుండి మహమాన్ శామ్ రాహు మహేల్ 9.55, అలవాల భవనశ్రీ 8.60, మీ రాజ్ హమేర 8.20, సివిల్ విభాగం నుండి సయ్యద్ రహీల్7.65, బెజవాడ మోహిత్ కృష్ణ 6.68 జి పి ఏ లను సాధించినారు. అదేవిధంగా 15 మంది విద్యార్థులు9.00 కంటే ఎక్కువ విద్యార్థులు గ్రేట్ పాయింట్లు సాధించారు. 52 మంది విద్యార్థులు 8.00 నుండి 9.00జీపీఏలను సాధించారు. మదర్ తెరిసా కళాశాలలో 18 మంది విద్యార్థులు 10/10 జిపిఏ లను సాధించినారు. ఈ.సి.ఈ లో నలుగురు విద్యార్థులు 10/10 జీపీఏలను సాధించారు. ఈ విధంగా ఫలితాలు రావడంతో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ 2024,2025 సంవత్సరానికి ఇంత మంచి ఫలితాలు రావడం ఆనందంగా ఉందని అన్నారు. వీరిని ప్రిన్సిపాల్ తో పాటు సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు,డైరెక్టర్ కంచర్ల సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్ ఏ బి శ్రీనివాసరావు,ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు లతోపాటు వివిధ విభాగాల అధ్యాపకులు, అధిపతులు ఘనంగా అభినందించారు.

## సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

స్థానిక గంగారం మాజీ సర్పంచ్,సత్తుపల్లి నియోజకవర్గం జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటు అని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నగర కాంగ్రెస్ తరపున సంతాపం ప్రకటించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ...పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## కుటుంబ విజయాల్లో నారీమణులదే ముఖ్య పాత్ర

### ఎంపీడీవో చంద్రశేఖర్

కల్లూరు మే7(ప్రజా జ్యోతి ):

కుటుంబ విజయాలలో నారీమణులదే ముఖ్య పాత్ర అని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కల్లూరు జిపి పరిధిలో అంబేద్కర్ నగర్ లోని రొయ్యల సుజాత,



కిషోర్ దంపతుల బాలింత గృహంలో ఐసిడిఎస్ కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన మా ఇంటి మణి దీపం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి ఆడపిల్లలు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉన్నారని,ఏ సి డి పి ఓ రత్తమ్మ మాట్లాడుతూ భేటీ జన్మోత్సవ్ కార్యక్రమంలో భాగంగా న్యూ బార్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. బాలింత సుజాత కుటుంబ సభ్యులందరినీ శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాన్ని, స్వీట్ బాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజకుమారి,సావిత్రి, హేమలత,శ్రీలక్ష్మి ఆయా మౌనిక, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు భేష్

- మిడ్వైఫ్ సుజాత,పాల్వంచ వైద్య సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని
- వైద్య చరిత్రలో అరుదైన డెలివరీ చేసి సర్కార్ వైద్యంపై నమ్మకం కలిగించారు
- నిత్యం పర్యవేక్షిస్తూ ఆసుపత్రి ప్రగతికి పాటు పడుతున్న డీసీహెచ్ఎస్ రవిబాబు
- పాల్వంచ సూపరింటెండెంట్ రామ్ ప్రసాద్ ని ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే

పాల్వంచ(రూరల్),మే 07,ప్రజా జ్యోతి:



పేదవర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించి మరింతగా ప్రోచాహించాల్సిందేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఎదురు కాళ్ళతో కవలలు ఉన్న పాల్వంచ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన జూపల్లి పల్లవి అనే గర్భిణీకి వైద్య చరిత్రలోనే ఆరుదైనదిగా నార్మల్ డెలివరీ చేసి అబ్బుర పరిచారు. వైద్య చరిత్రలోనే ఇది నార్మల్ డెలివరీగా రికార్డు నమోదు చేసుకుంది. పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో చోటుచేసుకున్న ఈ అరుదైన డెలివరీపై బుధవారం స్థానిక శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. డెలివరీ చేసిన మిడ్వైఫ్ సుజాత, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి నీ, నిత్యం ఆసుపత్రిని పర్యవేక్షిస్తూ పేదలకు వైద్యం అందించడానికి, ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడుతున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్, (రా యం వో) డాక్టర్ సోమరాజు దొర లను ఆయన అభినందించారు. తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని పరిస్థితిలో పాల్వంచలో జరిగిన అరుదైన డెలివరీ ప్రక్రియ సామాన్య, పేద వర్గాల చూపు ప్రభుత్వ ఆస్పత్రుల వైపు మళ్లించేందుకు దోహదపడుతుందని కూనంనేని పేర్కొన్నారు.



## ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై సన్నాహక సమావేశం

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:





బుధవారం ఖమ్మం నియోజవర్గ స్థాయి సన్నాహక సమావేశం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలి నందు జరిగిన సమావేశంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ఖమ్మం నియోజకవర్గం పి.సి.సి అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...! కెసీఆర్ కు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కనిపించడం లేదా లేకా త్రాగి మర్చిపోయాడా...! పార్టీ ముఖ్యం... ఎవరైనా పార్టీ తరువాత పార్టీకి సమయం కేటాయించే వారిని నాయకులుగా తీర్చిదిద్దుతాం కొంతమంది విజిటింగ్ కార్డ్ లకే పరిమితం అయ్యారు పార్టీ కోసమే పని చేసే వారికి అవకాశాలు ఇస్తాం ప్రతి కార్యకర్తను ఆదుకుంటాం అన్ని కులాలను బ్యాలెన్స్ చేసుకుంటూ పదవుల ను కేటాయించడం జరుగుతుంది షాడో ఇంటలిజెన్స్ పార్టీ పెట్టింది ప్రభుత్వం కు మద్దతుగా ప్రతిపక్షాల ను టార్గెట్ చేసే వారిని పని చేసే వారిని ఎంపిక చేస్తాం చరిత్ర లో ఎప్పుడూ చేయనటువంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టింది.ఖమ్మం నియోజకవర్గం శాసన సభ్యులు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..! అధికారం లోకి రావడానికి కష్టపడ్డ కార్యకర్తల కు న్యాయం జరగాలి పదవుల పంపిణీలో నేను ఎప్పుడూ జోక్యం చేసుకోను రాహుల్ గాంధీ కోరుకున్న విధంగా పదవుల పంపిణీ వుంటుంది. మన వల్ల పార్టీకి ప్రజానికానికి మేలు జరగవలసి ఉంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ పి.సి.సి అబ్జర్వర్ బత్తిని శ్రీనివాసరావు,జిల్లా అధ్యక్షులు పువ్వళ్ల దుర్గాప్రసాద్ ,నగర అధ్యక్షులు జావిద్ ,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార,బాలగంగాధర్ రావు తిలక్ ,మానుకొండ రాధా కిషోర్ , కార్పొరేటర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి ఆటోమేటెడ్ మల్టీ మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ శిక్షణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

స్థానిక ఆటోమేటెడ్ మల్టీ-మోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (%ూవీదీ×ూ%) అనేది నేరం జరిగిన ప్రదేశాల నుండి నేరస్థుల వేలిముద్రలు, అరచేతి ముద్రలు మరియు ఐరిస్ స్కాన్ డేటా ఆధారంగా నేరాలను గుర్తించడానికి ఒక అధునాతన నేర గుర్తింపు వ్యవస్థ అని క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బందికి ఏ ఎం బి ఐ ఎస్ యొక్క సాంకేతికత పరిజ్ఞానాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకునేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఫింగర్-ఇంప్రెషన్ మరియు పామ్-ప్రింట్ ముద్రలను ఉపయోగించి నేరస్థులను గుర్తించడానికి తెలంగాణ పోలీసులు ఏ ఎఫ్ ఐ ఎస్ (ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్) ను ఉపయోగిస్తున్నారు. కొత్త క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) యాక్ట్, 2022 అమలులో భాగంగా, తెలంగాణ పోలీసులు తన సాంకేతికతను ఆటోమేటెడ్ మల్టీమోడల్ బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (అంబిస్) కు అప్గ్రేడ్ చేశారని తెలిపారు. బయోమెట్రిక్ డేటా సేకరణ యొక్క పరిధిని విస్తరించి, ఇందులో ఐరిస్, ముఖం, పాద ముద్రలు, భౌతిక కొలతల నిల్వ (ఎత్తు మరియు బరువు), సంతకాలు, చేతివ్రాతలు గుర్తించటం జరుగుతుంది. పోలీసు పెట్రోలింగ్ బృందం మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ఉపయోగించడం ద్వారా అనుమానితుడికి నేర చరిత్రలు ఉన్నాయా లేదా అనేది అక్కడికక్కడే నిర్ధారించగలదని తెలిపారు. నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రల



ఆధారంగా నేరాన్ని గుర్తించడంతో పాటు, ఈ విధానం 100% ఖచ్చితత్వంతో నేరస్థులను గుర్తించడంలో సహాయపడుతుందని తెలిపారు

## ఘనంగా పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం

పాల్వంచ (రూరల్), మే 07,ప్రజా జ్యోతి:

మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332 వ ఆరాధన మహోత్సవాలను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ పరిధిలోని విరాట్ నగర్ లో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ప్రధాన పూజారి





పెద్దోజు నాగా చారి, ఆరిందల యశ్వంత్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారి మూల తంత్ర హోమ కార్యక్రమం, సజీవ సమాధి ఘట్టం, పల్లకి సేవ వంటి పూజలు చేశారు. ఈ సందర్భంగా సుమారు 1000 మంది భక్తులకు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ జరిపారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల ను, తహసిల్దార్ జి వివేక్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన ధర్మకర్త కాపర్తి వెంకటాచారి, దేవాలయం అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాల చారి, మోత్కూరి రవి, ఇంద్ర చారి, ప్రభాకరాచారి, తహసిల్దార్ జి వివేక్, ఆర్ ఐ రవీందర్ రెడ్డి, రూరల్ ఎస్సై సురేష్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ బుచ్చయ్య, బసవ పాత్ర తిరుపతి, మొగులూరు సీతారామ చారి, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, పులివండుగ మధు, సుంకర తిరుమలాచారి, కే సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోత్ కోటి నాయక్, రవి నాయక్, రాఘువాచారి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పహెల్గాం దాడికి వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తున్న బిజేపి నాయకులు

కొత్తగూడెం మున్సిపాలిటీ ,మే 7, ప్రజా జ్యోతి :

భారతదేశ ప్రభుత్వానికి, సైన్యానికి మద్దతుగా భారతీయ జనతా పార్టీ బుధవారం కొత్తగూడెం పట్టణం నందు భారత్ మాతాకీ జై అంటూ ఈ దేశ సైనికులకు మద్దతును తెలిపారు. వారిలో స్ఫూర్తి నింపే విధంగా పహెల్గాం దాడికి వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తున్నామని బిజేపి నాయకులు నినాదాలు చేశారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ రైల్వే స్టేషన్ వద్ద భారీగా పటాకులు కాల్చి నినాదాలు చేసి మద్దతు తెలియజేశారు.



కొత్తగూడెం పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైడిపాటి రవీందర్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, కొత్తగూడెం మాజీ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, గుంపుల మహేష్, హనుమాన్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణి దీపాలు

### అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా ప్రభుత్వ కృషి

### ఆడపిల్లలకు మగవారితో సమానంగా అవకాశాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

రఘునాథపాలెం, ప్రజా జ్యోతి:

ఆడపిల్లలు ఇంటికి వెలుగునిచ్చే మణి దీపాలని, ఆడపిల్లల సంరక్షణ భాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ, ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం మండలం జింకలతండా గ్రామంలో బేగం కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు అందంగా ఇంటిని అలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు.

బేగం షరీఫ్ దంపతులకు 25 మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు నాన్నమ్మ, తాతయ్య, అమ్మమ్మ లను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని లాలిస్తూ పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. కలెక్టర్ ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు అని, ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో,



సమాజం అత్యాధునిక అభివృద్ధి పథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని, మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలిపారు. ఆడబిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు, ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, అమ్మాయిలు కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలనికలెక్టర్ అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, రఘునాథపాలెం మండల తహసీల్దారు లూథర్ విల్సన్, ఎంపీడివో అశోక్ కుమార్, ఆర్ఐ ప్రవీణ్, ఆంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కు పాదం

- **అవినీతి, అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి**
- **ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదు**
- **మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీ కి అందించండి**
- **సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం**
- **ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం**
- **సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు**

కొత్తగూడెం సింగరేణి , మే 07, ప్రజాజ్యోతి :

శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది.

మెడికల్ బోర్డు ప్రక్రియ లో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉ



ద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం (06.05.2025) అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం తెలిపింది. అవినీతికి బలైన బాధితులు, దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన, ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదు దారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు, ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొంది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి %జఱస్త్రఏం౮ఎ౬శ్రీఎఱఅవం.ఎశీఎ% కు సమాచారం ఇవ్వాలని సూచించింది.

## అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి: కల్లూరి మల్లేశం

ఆలేరు, మే 7 (ప్రజాజ్యోతి): మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం




ఆలేరు పట్టణంలోని సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్లూరి మల్లేశం, ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యం చోటుచేసుకోవడం శోచనీయం అన్నారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికీ ఇండ్లు మంజూరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి అన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకంపై కూడా ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ పథకం కింద ప్రభుత్వం 6000 కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించినప్పటికీ, సిబిల్ స్కోర్ ఆధారంగా అర్హతను నిర్ణయించడం వల్ల ఎక్కువ మంది నిరుద్యోగులు లబ్ధి పొందలేకపోతున్నారు. ఇది అసంబద్ధమైన నిబంధన అని దానిని వెంటనే రద్దు చేసి, కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులను గుర్తించి పారదర్శకంగా పథకం అమలు చేయాలి అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, పిక్క గణేష్, సంఘీ రాజు, మిట్ట శంకరయ్య, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో డాక్టరేట్ అందుకున్న మెట్లకుంట యువతి

బొంరాస్ పెట్, మే 7(ప్రజాజ్యోతి): బొంరాస్ పెట్ మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్




నాయకుడు జయకృష్ణ సోదరుడు హరికృష్ణ కుమార్తె ఇంద్రియానికి అమెరికాలోని నార్త్ ఈస్టర్న్ విశ్వవిద్యాలయం బూస్టన్ నుండి కంప్యూటర్ సైన్స్ లో మంగళవారం రోజున డాక్టరేట్ అందుకున్నారు. దీనిపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇంద్రియాని మెట్లకుంట గ్రామం పేరు ప్రతిష్టలను పెంచడం ఎంతో సంతోషమని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ ఆజార్‌కు దెబ్బ

మొదటిపేజీ తరువాయి..

మృతి చెందినట్లు- తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు- అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటు-ంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటు-న్నట్లు- సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు- తెలుస్తోంది.



బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు దాడులు నిర్వహించాయి. భారత సైన్యం జరిపిన దాడుల్లో తన కుటు-ంబానికి చెందిన 10 మంది సభ్యులు సహా మరో నలుగురు సహాయకులు మరణించారని జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చెప్పారని బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించింది. ఇక, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్, లష్కరే-తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున 1.05 గంటలకు భారత్ దాడి చేసింది. చనిపోయిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ కన్నీరు కారుస్తోంది. వారి అంత్యక్రియలకు హాజరై భారతదేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దృశ్యాలు బయటికొచ్చాయి. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని పాకిస్థాన్ నిరంతరం అబద్ధాలు చెబుతూనే ఉంటుంది. మేమూ ఉగ్రవాదం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని మొసలి కన్నీరు కారుస్తూనే ఉండే పాక్ దుర్బుద్ధిని చాటుకుంది. పాక్ సైన్యానికి, ఉగ్రవాదులకు ఉన్న అనుబంధాన్ని ప్రపంచానికి తేటతెల్లం చేసింది. భారత వైమానిక దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉగ్రవాదులపై చర్య పేరుతో దాయాది దేశం ప్రపంచాన్ని ఎలా మోసం చేస్తుందో ఈ ఉదంతమే గుర్తు చేసింది.. భారత దాడిలో మృతి చెందిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ సైన్యం రోదిస్తోంది. లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియల ఊరేగింపులో పాకిస్థాన్ సైన్యం, పోలీసులు, ఐఎస్ఐ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉగ్రవాదికి కన్నీటి వీడ్కోలు పలికారు. పాకిస్తాన్ ఆర్మీ అధికారులు శవపేటికల ముందు తలలు వంచి నిలబడి ఉన్న కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# అవినీతి కంపు కొడుతున్న మండల తహసీల్దార్ కార్యాలయం..!

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఫ్యామిలీ సర్టిఫికెట్ ఏదైనా ముడుపులు ఇవ్వాల్సిందేనా..?

### పైసలు ఇస్తేనే ఫైల్ ముందుకు... లేకపోతే పాతాళానికి..

### తహసీల్దార్ కార్యాలయం లో చక్రం తిప్పుతున్న ఇద్దరూ ఎవరు..?

### అర్హత లేదని ఆగిన సర్టిఫికెట్ మళ్ళీ ఎలా జారీ చేశారు..?

నడిగూడెం , మే7, ప్రజా జ్యోతి: నడిగూడెం మండల తహసీల్దార్ కార్యాలయం



అవినీతి వలయం లో చిక్కుకున్నదని మండల ప్రజలు వాపోతున్నారు. తహసీల్దార్ కార్యాలయం లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఫ్యామిలీ సర్టిఫికెట్ ఫైల్స్ ముందు కదలాలి అంటే కనీసం రెండు నుండి ఐదు వేల వరకు ముడుపులు ముట్టజెప్పాలిసి వస్తుందని, కొంచెం తప్పులు ఉన్న 20 నుండి 30 వేల వరకు ముడుపులు ఇవ్వాల్సి వస్తుందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ల కోసం కార్యాలయం చుట్టూ కాళ్ళ చెప్పులు అరిగేలాగా తిరగాల్సి వస్తుందని అదే నాయకులు చెప్పితే నిముషాల వ్యవధిలో పనులు జరుగుతున్నాయని వాపోతున్నారు. ఆ ఈ తహసీల్దార్ కార్యాలయంలో బాస్ లుగా చెలామణి అవుతున్న ఆ ఇద్దరికి ఉన్న అధికారాలు ఏంటో తెలియక ప్రజలు అయోమయానికి గురైవుతున్నారు. రికార్డు అసిస్టెంట్ లు చేయాల్సిన పనులు వాళ్లే చేస్తూ రికార్డు అసిస్టెంట్ లను ఆఫీస్ స్వీపర్లు గా చూస్తున్నారని కార్యాలయంలో గుస్సగుస్స లు వినిపిస్తున్నాయి. గతం లో అర్హత లేదని ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనక బడిన సామాజిక తరగతి) సర్టిఫికెట్ తహసీల్దార్ పెండింగ్ పెట్టిన ఫైల్ నెల రోజుల తరువాత ఎలా ముందుకు కదిలింది సర్టిఫికెట్ ఎలా జారీ చేశారు అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఆఫీస్ లో సిబ్బంది కి ఆదేశాలు జారీ చేస్తున్న అధికారి కాని ఆ అధికారికి ఉన్న అర్హతలు ఏంటో నిగ్గు తేలసాల్సి ఉంది.

### తహసీల్దార్ సరిత వివరణ:

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ కోసం కార్యాలయం వసూళ్ల కు పాలుపడుతున్న విషయం నా దృష్టి కి రాలేదు ఎవరైనా అలాంటి వసూళ్ల కు పాల్పడితే ఉన్నతాధికారులు దృష్టి కి తీసుకెళ్ళి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

మొదటిపేజీ తరువాయి..

ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు-గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సానుకూలంగా స్పందించారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఓవైసీ పూర్తి మద్దతు పలికారు.

## ఓ వైపు ఆపరేషన్ సింధూర్..

మొదటిపేజీ తరువాయి..




మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి. హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

మొదటిపేజీ తరువాయి..

టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి




కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా,



ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ముఖ్యంగా







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967